ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -188 | పేజీలు - 8 | వెల - 03/- | గురువారం16 అక్టోబర్ 2025

## ‘జీఎస్టీ 2.0’ సంబరానికి
# కర్నూలు ముస్తాబు

### నేడే రాష్ట్రానికి ప్రధాని రాక..
### 13 వేల కోట్లకు పైగా పనులకు శ్రీకారం





**ద్రోన్ సిటీకి ప్రధాని శంకుస్థాపన**
**శ్రీశైల మల్లన్న, భ్రమరాంబకు పూజలు**
**‘జీఎస్టీ 2.0’పై కర్నూలులో సభ**
**ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం**
**రాష్ట్ర మంత్రులంతా కర్నూలులోనే**

**అమరావతి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. రూ.13,400 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. శ్రీశైలంలోనూ పర్యటించనున్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే ‘సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్’ సభ ముఖ్య ఉద్దేశం. మిగతా 2లో.



## వచ్చేనెల నుంచి
# క్షేత్రస్థాయికి

### పథకాల అమలు పరిశీలిస్తా
### ఆర్టీజీఎస్, ఎక్సైజ్ సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు వచ్చేనెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రతి పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో తనిఖీ చేస్తానని తెలిపారు. రియల్ టైమ్, ప్రభుత్వ సేవల్లో సంతృప్తి స్థాయిపై వెలగపూడి సచివాలయంలో బుధవారం ఆయన సమీక్షించారు. ప్రజలంతా మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, పాలనలో సుస్థిర విధానాలు అమలు చేస్తున్నామని అన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో అందే లబ్ధి తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని స్పష్టం చేశారు. మిగతా 2లో.

## పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు
### డిప్యూటీ సిఎం పవన్‌తో ఉద్యోగ సంఘాల భేటీ


2లో.

## గూగుల్ రాకతో ప్రపంచం
# చూపు ఆంధ్రా వైపు

**మాది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు**
**ప్రధాని మోదీ సహకారం.. సీఎం చంద్రబాబు సమర్థత**
**ఆర్థిక పరిస్థితుల వల్లే పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యం**
**వైసీపీ రాష్ట్రానికి హానికరం: మంత్రి లోకేశ్**

**అమరావతి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. గూగుల్ రాకతో ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని అన్నారు. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు సమర్థతతో రాష్ట్రానికి గూగుల్‌ను రప్పించామని పేర్కొన్నారు. వచ్చే నెల నుంచి మరిన్ని పెట్టుబడుల ప్రకటనలు ఉంటాయని చెప్పారు. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌తో ఢిల్లీలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, మిగతా 2లో.



## బెల్టు దుకాణాల
# బెల్టు తీయండి

**సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు: చంద్రబాబు ఆదేశం**
**ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం**
**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి**



2లో.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత
### త్వరలో అక్రిడిటేషన్ పాలసీ -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, **అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. మిగతా 2లో.



## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో
# విచారణ నేడే


**సుప్రీంకోర్టు ఏం చెబుతుందన్న దానిపై ఉత్కంఠ**
**విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని బెంచ్ ముందుకు రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్**
**తదనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర మంత్రివర్గం సిద్ధం**
**నేడు మధ్యాహ్నం క్యాబినెట్ భేటీ.. స్థానిక ఎన్నికలపై స్పష్టత వచ్చే చాన్స్**




**న్యూఢిల్లీ/ అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కల్పన అంశంపై ఉత్కంఠ నెలకొంది. గురువారం జరిగే విచారణలో సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తి రేపుతోంది. మరోవైపు కోర్టు ఏం చెబుతుంది? తర్వాత ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై చర్చించేందుకు గురువారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం, పీసీసీ నేతలు పలుమార్లు ప్రకటించిన నేపథ్యంలో.. మంత్రివర్గం ఏయే నిర్ణయాలు తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా కొన్ని గంటల్లో బీసీ రిజర్వేషన్లు, రాష్ట్రంలో స్థానిక సంస్థల మిగతా 2లో.

## సిఎం ఫడ్నవీస్ ముందు
# లొంగిపోయిన మల్లోజుల

**అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు**
**నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం**
**సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు**


2లో.

## భారతీయ వ్యోమగామి
# 2040లో చంద్రుడిపై కి
### : ఇస్రో చీఫ్ నారాయణన్

**అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి**
**2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్**
**దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని : ఇస్రో చీఫ్**



2లో.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంలో విచారణ నేడే

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణ అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**శాస్త్రీయంగా చేసినా హైకోర్టు స్టే..**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు ఈ నెల 9న స్టే విధించిన సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) గురువారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది. తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే ప్రక్రియ శాస్త్రీయంగా, చట్టబద్ధంగా, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు తగ్గట్లుగానే జరిగిందని ఈ పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. నిజానికి రాజ్యాంగంలో ఎక్కడా రిజర్వేషన్లపై 50% పరిమితి లేదని, గతంలో సుప్రీంకోర్టు కేవలం ఒక మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందని పేర్కొంది. అయినా హైకోర్టు స్టే విధించిందని వెల్లడించింది.

# గూగుల్ రాకతో ప్రపంచం చూపు ఆంధ్రా వైపు

(మొదటి పేజీ తరువాయి)

అశ్వనీ వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం చేసుకున్న నేపథ్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ.. గూగుల్ సహా ఇతర కంపెనీల రాక సమష్టి కృషికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కార్యసాధకుడని, చరిత్రాత్మక నిర్ణయాలను అమలు చేస్తారని ప్రశంసించారు. మైక్రోసాఫ్ట్ నుంచి గూగుల్ దాకా కొందరు వ్యతిరేకిస్తూనే ఉంటారని, వాటిని చంద్రబాబు పట్టించుకుని వదిలేస్తే ఈరోజు హైదరాబాద్‌లో ఇంత అభివృద్ధి జరిగి ఉండేదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ఢిల్లీలో గూగుల్ ఒప్పందం వేదికే రుజువని లోకేశ్ అన్నారు. తమది చంద్రబాబు 4.ఓ యువ మంత్రుల టీమ్ అని అన్నారు. చంద్రబాబు ఆదేశిస్తారు.. తాను అమలు చేస్తానని చెప్పారు."ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, సమతుల్య అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం. కియ మోటార్స్‌ను అనంతపురానికి తీసుకువచ్చాం. అనంతపురం, కర్నూలు జిల్లాలకు పెద్దఎత్తున రెన్యువబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలులో రెండు కొత్త సిమెంట్ కంపెనీలకు ఆమోదం తెలిపాం. ఇంకా మరికొన్ని వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్ వచ్చింది. నెల్లూరు, శ్రీసిటిలకు భారీ పెట్టుబడులు వస్తున్నాయి. స్పేస్ సిటీ రావాలన్న ఉద్దేశంతో ఇండియా స్పేస్ సంస్థ స్కైరూట్‌కు 300 ఎకరాలను ఎకరా ఐదు లక్షల రూపాయల చొప్పున కేటాయించాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సంస్థ సీబీజీపై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతుంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వస్తుంది. జనవరి నుంచి క్వాంటమ్ కంప్యూటింగ్ ఎకోసిస్టమ్ తీసుకువస్తున్నాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వాడిఫెన్స్ సంస్థలు వస్తున్నాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమాంతర అభివృద్ధి చేసి 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీని తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని లోకేశ్ అన్నారు.

# బెల్టు దుకాణాల బెల్టు తీయండి

## సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు: చంద్రబాబు ఆదేశం

**అమరావతి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు

## డిప్యూటి సిఎం పవన్‌తో ఉద్యోగ సంఘాల భేటీ

**అమరావతి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చక్కటి మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుంది. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము అన్నారు. ఇక, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు పవన్ కల్యాణ్? స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము అని తెలిపారు. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు పవన్. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించి? వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# భారతీయ వ్యోమగామి 2040లో చంద్రుడిపై కి : ఇస్రో చీఫ్ నారాయణన్

**న్యూఢిల్లీ/ అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**

వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో చీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. 2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు.

# వచ్చేనెల నుంచి క్షేత్రస్థాయికి..

(మొదటి పేజీ తరువాయి)

నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై తగ్గిన పన్నుల గురించి గిరిజన ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేసి, వారికి అవగాహన కల్పించాలని సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా జీఎస్టీ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని సీఎం తెలిపారు.

**'వన్ గవర్నమెంట్.. వన్ సిటిజన్'**

ప్రభుత్వ శాఖలు అందించే సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయం, అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని స్పష్టం చేశారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. 'వన్ గవర్నమెంట్.. వన్ సిటిజన్' విధానంతో ప్రభుత్వ సేవలు సమర్థంగా అందించాలని సూచించారు. దీనిపై నవంబరు మొదటివారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని చెప్పారు.

**రాజకీయ కుట్రలు బట్టబయలు**

సాంకేతికతతో రాజకీయ కుట్రలు బట్టబయలవుతున్నాయని చంద్రబాబు అన్నారు. కొన్ని అంశాలను రాజకీయంగా వాడుకుని నేరాలు



చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని హెచ్చరించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తుంటే ప్రైవేటుపరం చేస్తున్నామంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పీపీపీ ద్వారా వచ్చే కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని వైద్య సీట్లు అందుతాయని చెప్పారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేందుకు కొందరు కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి ఆ బురదను ప్రభుత్వంపై చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**ప్రతి మద్యం సీసాను స్కాన్ చేశాకే విక్రయించాలి : సీఎం**

బెల్టు షాపులు నిర్వహిస్తే పీడీ చట్టం కింద చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అవసరమైతే చట్టాన్ని కూడా సవరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఇకనుంచి ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసిన తర్వాతే విక్రయించాలన్నారు. ఎక్సైజ్ సురక్ష యాప్‌ను ఇప్పటివరకూ 27వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని అధికారులు సీఎంకు వివరించారు. 53,430 మంది స్కాన్‌చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోనూ 1,248 మంది సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను స్కాన్ చేసినట్లు గుర్తించామని చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం..త్వరలోనే బీరుసీసాలకూ బార్‌కోడ్ పెట్టాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో మద్యం అమ్మకాలను డిజిటలైజ్ చేయకపోవడంవల్లే నేరాలు పెరిగాయన్నారు. చివరికి యాచకుడు చనిపోయినా నకిలీ మద్యం కేసుగా మలిచే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. నకిలీ మద్యానికి తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు.

# 'జీఎస్టీ 2.0'సంబరానికి కర్నూలు ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా.. వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేశారు. జాతీయ స్థాయి ప్రాధాన్యంతో కర్నూలులో జరిగే సభకు స్వయంగా ప్రధాని హాజరవుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీశైలం, కర్నూలులో మోదీ పర్యటన కోసం పది రోజులుగా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు బుధవారం అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రధాని పర్యటన ఇలా...**

ప్రధాని మోదీ తొలుత శ్రీశైలానికి చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించుకుంటారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారులోని రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో కలిసి అక్కడికి సమీపంలోనే ఉన్న సభా వేదిక వద్దకు వెళతారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న డ్రోన్ సిటీకి మోదీ శంకుస్థాపన చేస్తారు. దీంతోపాటు రూ.13 వేల కోట్లకుపైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం... 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' సభలో పాల్గొంటారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు, ప్రయోజనాలను వివరిస్తారు. మొత్తంగా ఆరున్నర గంటలపాటు మోదీ పర్యటన ఉంటుంది.

**చంద్రబాబు సమీక్ష**

ప్రధాని మోదీ కర్నూలు, శ్రీశైలం పర్యటన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు బుధవారం మంత్రులు, కర్నూలు, నంద్యాల ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. "గూగుల్ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడంలో ప్రధాని మోదీ చొరవ ఎంతో ఉంది. ఈ సమయంలో జరుగుతున్న పర్యటనను దిగ్విజయం చేసి కృతజ్ఞత చాటుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చేలా చూడాలి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి" అని చంద్రబాబు ఆదేశించారు. పీఎం ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్, కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జేసీ నూరుల్ క్వామర్‌లు ప్రధాని పర్యటన ఏర్పాట్లను సీఎంకు వివరించారు. "పార్కింగ్ ప్రదేశాల్లో టాయిలెట్స్, విద్యుత్, తాగునీరు, హెల్ప్ డెస్క్‌లు, సభకు వచ్చిన వారికోసం 20 పడకలు, వీఐపీలకు మరో పది పడకలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేశాం" అని తెలిపారు. భద్రతా ఏర్పాట్ల గురించి ఎస్పీ విక్రాంత్ పాటిల్ వివరించారు.

**భద్రతా ఏర్పాట్లు సమీక్షించిన డీజీపీ**

ప్రధాని మోదీ కర్నూలు పర్యటన భద్రతా ఏర్పాట్లను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గూగుల్ జియో మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటన మినిట్ టు మినిట్, రూట్ మ్యాప్, సభా ప్రాంగణం, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ స్థలాల్లో బందోబస్తు వివరాలు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ డీజీపీకి వివరించారు. అదనపు డీజీ స్థాయి నుంచి ఎస్ఐ, కానిస్టేబుల్ వరకు 7,500 మందికి పైగా పోలీసులు పర్యవేక్షణ, బందోబస్తు, భద్రతా విధుల్లో పాల్గొంటున్నారు.

**మంత్రులంతా అక్కడే...**

ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయడం కోసం రాష్ట్ర మంత్రులంతా కర్నూలుకు చేరుకున్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ భరత్, ఎన్ఎండీ ఫరూక్, నారాయణ, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, వంగలపుడి అనిత, గుమ్మడి సం ధ్యారాణి, రాంప్రసాద్‌రెడ్డి, సహా టీడీపీ రాష్ట్ర అధ్యక్షు డు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పి.తిక్కారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**ప్రధాని పర్యటన సాగేది ఇలా...**



గురువారం ఉదయం 7:50: ఢిల్లీ విమానాశ్రయం నుంచి విమానంలో బయలుదేరుతారు.

10:20: కర్నూలు (ఓర్వకల్లు) విమానాశ్రయానికి చేరుకుంటారు. 10:25: ఎంఐ–17 హెలికాప్టర్‌లో బయలుదేరి శ్రీశైలం సమీపంలోని సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

11:15: సున్నిపెంట నుంచి రోడ్డుమార్గంలో శ్రీశైలంలోని భ్రమరాంబ అతిథి గృహానికి చేరుకుని, కొద్దిసేపు విరామం తీసుకుంటారు.

11:45: శ్రీశైలం ప్రధాన ఆలయానికి చేరుకుని... భ్రమరాంబ, మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు.

1:35: సున్నిపెంట నుంచి హెలికాప్టర్‌లో కర్నూలుకు బయలుదేరతారు.

2:20: కర్నూలు నగర శివారులో రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో సభా ప్రాంగణం సమీపంలో ఏర్పా టు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు.

2:30 నుంచి 4:05: అభివృద్ధి పనులకు శంకుస్థాపన, బహిరంగ సభలో పాల్గొంటారు.


4:20: హెలికాప్టర్‌లో కర్నూలు విమానాశ్రయానికి చేరుకుంటారు.

4:45: విమానంలో ఢిల్లీకి బయలుదేరతారు.

# సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల

నాగపూర్, **అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**

ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ,



పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి.మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు.

## శ్రీకృష్ణదేవరాయల పరిపాలనలోకి ప్రధాని మోదీ రాక




**ఆత్మకూరు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** దేశ నేతను తిలకించడానికి అత్యధిక సంఖ్యలో జనం తరలి వెళుచున్నారు. తమ నాయకుడైనటువంటి మోదీని కనులారా చూడాలని హిందువులు- ఆర్ ఎస్ ఎస్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రజలు వేలాదిమందిగా తరలి వెళ్తున్నారు. వార్డుకు రెండేసి బస్సుల చొప్పున ప్రతి బస్సుకు ఒక ఏ ఎన్ ఎం, ఒక ఆశ వర్కర్ ను ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం తరఫున అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఏపీ రాష్ట్ర గౌడ కార్పొరేటర్ చైర్మన్ గురుమూర్తి గౌడ్ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానం చేసిన గౌడ సంఘం నాయకులు.






**పాములపాడు అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్-గురుమూర్తి గౌడ్ నీ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్-కె.వెంకటేశ్వర్లు యాదవ్, నియోజకవర్గం పరిశీలకుడు దేవల్ల.మురళి లను రాష్ట్ర గౌడ సంఘ నాయకులు %ఽ% టిడిపి బీసీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడు, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, నాయకులు మింగి.శ్రీనివాస గౌడ్, ఆగస్యల. విజయకుమార్, భాష్యం లక్ష గౌడు, యాసగోని.మహేష్ గౌడు, తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం చైర్మన్ గా గురుమూర్తి గౌడ్ ఎంపిక అయినందుకు ఆయనకు పాములపాడు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు- కంభం.మోహన్ గౌడ్, బిసి ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మింజీ.శ్రీనివాసులు గౌడ్, అగస్యల విజయకుమార్ గౌడ్, భాష్యం లక్ష గౌడ్, యాసగోని.మహేష్ గౌడ్ తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# విధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్.**

**అందరూ సమన్వయంతో పని చేయాలి.**

**ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి.**

**ఎవరికి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలి**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 15)** ప్రధాని నరేంద్రమోదీ అక్టోబర్ 16న కర్నూలు పర్యటనను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిజిపి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రధాని పర్యటన మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్, రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లపై వివరాలు సమర్పించారు.డిజిపి రోడ్ షో, బహిరంగ సభ ప్రాంతాల్లో బ్యారికేడ్లు, మానిటరింగ్



టీములు, వాలంటీర్ల సహకారం, కంట్రోల్ రూమ్ సమన్వయం వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డిజిపి ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజి శ్రీకాంత్, డిఐజీలు కోయ ప్రవీణ్, సత్యయేసు బాబు, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్పీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కర్నూలులో ప్రధాని పర్యటనకు భారీ భద్రతా ఏర్పాట్లు

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 15)** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కర్నూలుకు పర్యటించనున్న నేపథ్యంలో నగరంలో భారీ భద్రతా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ స్వయంగా కర్నూలులో భద్రతా ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు.సీసీ కెమెరా కంట్రోల్ రూమ్, బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా వ్యవస్థలను ఆయన సమీక్షించారు. కర్నూలు నగర శివారు ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా సమీపంలోని రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో జరగనున్న 'సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్' బహిరంగ సభ నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనతో అడిషనల్ డీజీ ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితర అధికారులు పాల్గొన్నారు.



ప్రధాని పర్యటించే ప్రదేశాలు, హెలిప్యాడ్, బారికేడ్లు, విఐపీ గ్యాలరీలు, కమాండ్ కంట్రోల్ సెంటర్, రహదారి మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ప్రాంతాలను డిజిపి స్వయంగా పరిశీలించారు.

# కర్నూలు జిల్లాకు తాగునీరు సాగునీరుకోసంగుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలని అలాగే వేదవతి ప్రాజెక్టు నిధులు కేటాయించాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** బుధవారం,భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ వస్తున్న సందర్భంగా అందులో భాగంగానే కర్నూలు జిల్లాకు భారత ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు మంత్రులు వస్తున్నారు ఈ సందర్భంగా కర్నూలు నగరానికి తాగునీటిసమస్య మరియు కర్నూలు జిల్లాకు తాగునీరు సాగునీరు కావాలంటే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలని అందులో భాగంగా రాష్ట్ర విడిపోయినాక ముఖ్యమంత్రిగా మీరు గుండ్రేవుల ప్రాజెక్టు గురించి మాట్లాడిన సందర్భం ఒకసారి మీరు గుర్తు చేసుకొని ఈ గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించడానికి ప్రజా సమక్షంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని ప్రకటన చేయాలని కోరుచున్నాము అలాగే వేదవతి ప్రాజెక్టును కూడా నిధులు కేటాయించి త్వరగా పూర్తయ్యే విధంగా కూడా చూడాలని కోరుచున్నాము ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మరికొన్ని గ్రామాల్లో అయితే ఇల్లు కుటుంబాలను విడిచిపెట్టి మరికొండరైతే కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి సుదూర ప్రాంతాలకు వలసలుగా కూలి పని కోసం పోతున్నారు కారణం ఈ ప్రాంతాల్లో కొన్ని సందర్భాల్లోవర్షం కరువు మరికొన్ని సందర్భాల్లోవచ్చి కరువు వచ్చినప్పుడు రైతులు నానా ఇబ్బందులు పడుతుంటారు అని కర్నూలు జిల్లా రైతులకు ప్రజలకు తాగునీరు సాగునీటి సమస్య తీరాలంటే దేశ ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ సంబరాల తగ్గింపు కార్యక్రమానికి వచ్చే ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ఈ విషయం మీద ఆలోచించి ప్రకటన చేసి రైతుల ఆత్మహత్యలను రైతు కష్టాలను ప్రజల సమస్యను తీర్చాలని అలాగే రైతులు పండిరచినపంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో మోదీ గారు తీవ్రంగా విఫలం చెందారన్నారు అని. ఉల్లి, టమోటా రైతులు గిట్టుబాటు ధరలు లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పుల పాల్పెన్నారని కనుక మీరు జిల్లాలో పెండిగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని మీరు బానకచర్ల నిర్మాణం చేయడం కూడా మంచిదే కానీ ముందుగా చంద్రబాబునాయుడుగారు రాయలసీమ ప్రజలపై మీకు ఏమాత్రం ప్రేమ అభిమానం ఉంటే మళ్లీ మీరు ఎలక్షన్ వచ్చినప్పుడు ప్రజలు ఓట్లు వేయాలంటే గుండ్రేవుల, వేదవతి , ఆర్డీఎస్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు.

## సోమయాజులపల్లి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్,చైర్మన్ కొల్లు పెద్దిరాజు



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు,మండలం,సోమయాజులపల్లి గ్రామానికి కొల్లు పెద్దిరాజు ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్, రేపు 16-10-2025న విచ్చేయనున్నారుఈ సందర్భంగా ఆయన గ్రామ చెరువును పరిశీలించి, మత్స్యకార అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించనున్నారు.ఈకార్యక్రమానికి గ్రామ కుల పెద్దలు, యువత, మత్స్యకార సంఘ సభ్యులు సకాలంలో హాజర్, వారి సందర్శనలో భాగస్వాములవ్వవలసిందిగా గ్రామ మత్స్యకార సంఘం విజ్ఞప్తి చేస్తోంది.మన గ్రామ అభివృద్ధి దిశగా ఇది ఒక మహత్తరమైన మరియు గర్వకారణమైన అవకాశం. అందరూ ఏకతాటిపై చేరి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

## తాత్కాలిక హెల్త్‌కేర్ ఆసుపత్రి ఏర్పాట్లను పరిశీలించిన సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 15)** సూపర్ %GST% మహాసభ ప్రాంగణం, కర్నూలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా, నన్నూరు టోల్ గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద తాత్కాలిక హెల్త్‌కేర్ ఆసుపత్రి ఏర్పాట్లను ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ పరిశీలించారు.విద్యుత్ సౌకర్యాలు, వైద్య పరికరాలు, తాగునీటి సదుపాయాలు, మెడికల్ ఎక్విప్మెంట్ వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ ఆసుపత్రి ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు.రేపు జరగబోయే ప్రధాన మంత్రి మరియు ముఖ్యమంత్రి మహాసభ సందర్భంగా వైద్య బృందం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్, కర్నూలు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, సిఎస్ఆర్ఎం ఓ డా. వెంకటరమణ, డా. శివ ప్రసాద్, డా. సంజీవ్ కుమార్ సింగారి (మాజీ ఎంపీ), డా. శ్రీనివాస్, డా. హిమబిందు, డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# “కోటి సంతకాల సేకరణ”

## తొలి సంతకం చేసిన జిల్లా అధ్యక్షులు అనంత



**అనంతపురం క్లాక్ టవర్, అక్టోబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించి తొలి సంతకం చేసిన అనంత వెంకటరామిరెడ్డి. కార్యక్రమంలో కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంత చంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పరశురాం, శ్రీదేవి,సోమశేఖర్ రెడ్డి, ప్రవంతి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, మేయర్ వసీం, ఉపమేయరు మధుసూదన్ రెడ్డి, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడారు. గత వైఎస్ పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు మెరుగైన విద్య వైద్యం అందించాలని భావించి రూ. 8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే నిర్మాణాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానాలతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమేనని అనంత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తన బంధువులకు పార్టీ వాళ్లకు లక్షల కోట్లను దోచిపెట్టడానికే కళాశాలలను హస్తగతం చేస్తున్నారని అనంత ఆరోపించారు. కూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ప్రజలకు అందాల్సిన వైద్యం కూడా దూరం అవుతుంది. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీయాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలని కోరుతున్నామని అనంత తెలిపారు.



# చేతుల పరిశుభ్రతే ఆరోగ్య రక్షణ

## -డెమో నాగరాజు



**అనంతపురం వైద్యం, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో "గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే" సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజు డిప్యూటీ డెమో విద్యార్థులకు చేతులు శుభ్రపరచుకోవడం యొక్క ప్రాధాన్యత పై ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ప్రదర్శనలో హ్యాండ్ వాషింగ్ పద్ధతులు, సమర్థవంతమైన చేతుల శుభ్రతకు చేసే నైపుణ్యాలను చూపించారు.ఈ కార్యక్రమంలో సేవ్ గర్ల్ చైల్డ్, లింగ సమానత్వం గూర్చి డెమో నాగరాజు విద్యార్థులకు, వివిధ అంశాలలో అవగాహన కల్పించారు. సమాజంలో మహిళా సాధికారత, సమానత్వం దిశగా తీసుకోవలసిన చర్యలు, విద్యార్థుల మనస్తత్వాన్ని మార్చే విధంగా వివరించారు, విద్యార్థుల్లో మంచి ఆరోగ్య అలవాట్లు, లింగ సమానత్వాన్ని పెంపొందించు కోవాలని సూచించారు."చేతులు శుభ్రపరిచి, ఆరోగ్యాన్ని పరిరక్షించండి."ప్రతి స్పర్శ ముందు చేతులు కడగడం ఆరోగ్యాన్ని గెలవడం" అనే నినాదాలు విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టరు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణు, విజయ్, ఏఎన్ఎం, ఆశా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకలు.








**గుత్తి అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య రాజకీయ వేత్తల నడుమ, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, పెద్దపప్పూరులోని శ్రీ అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయం లో తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుత్తి పట్టణంలోని తన స్వగృహానికి టీడీపీ నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో చేరుకొని బాణాసంచలు పేల్చి ,గజ మాలలు వేసి, శాలువా లు కప్పి, కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు జరిపారు. అలాగే ముందు రోజు వారు తెలిపిన విధంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే వారు పుస్తకాలు తీసుకురావాలని పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ పుస్తకాలు పెన్నులు తీసుకువచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షులు,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అభిమానం ఎప్పుడు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అని అలాగే మన సీఎం చంద్రబాబు, నారా లోకేష్ ఆశీస్సులు కూడా తనపై ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్,సుధాకర్ నాయుడు, రవితేజ,నారాయణస్వామి, బోర్వెల్ నాగరాజు, మాజీ కౌన్సిలర్ సుంకన్న యం ఎస్ ధర్మాపురం ఓబులపతి భాష రైటర్ రామకృష్ణ,వాసు,శ్రీనాథ్,మహిళా నాయకురాలు సరోజమ్మ చిరంజీవి సునీత,జనసేన నాయకులు సురేష్,బ్రహ్మయ్య,ఓబులేష్ మరియు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుత్తి టీడీపీ నాయకులు.





**గుత్తి అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి బుధవారం అనంతపురం పట్టణం నందు గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, యర్రగుడి రమేష్, జక్కల చెరువు గోవిందు, గుత్తి ఆర్ యస్ 6వ వార్డ్ ఇంచార్జ్ రాజా మరియు టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి గురువారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు ను పురస్కరించుకొని రేపటి రోజున కొన్ని అనువార్య కారణాలవల్ల అందుబాటులో ఉండకపోవడంతో ముందస్తుగా ఎమ్మెల్యే చేత కేక్ కట్ చేపించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పదవులు మరిన్ని చేపట్టాలని కోరుకుంటున్నామని ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, యర్రగుడి రమేష్, జక్కల చెరువు గోవిందు, గుత్తి ఆర్ యస్ 6వ వార్డ్ ఇంచార్జ్ రాజా,యువనాయకులు పోతుల అరవింద్ యాదవ్, కొంగనపల్లి గోవర్ధన్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయి గూగుల్ హబ్ గా ఏపీ

## దేశ సాంకేతిక ప్రస్థానంలో ఏపీ గొప్ప మైలురాయి -ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

**శ్రీ సత్య సాయి ప్రతినిధి, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ డేటా సెంటర్ ఏపీలోని విశాఖలో ఏర్పాటు చేయడం ఎంతో చారిత్రాత్మక నిర్ణయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్ర మోదీకి, ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు పల్లె సింధూర రెడ్డి బుధవారం మీడియా ద్వారా
ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ తన అభిప్రాయాన్ని ప్రజలకు వెల్లడించారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో ముందు చూపుతో అమెరికా తర్వాత ఒక భారీ స్థాయి ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ను ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో ఏపీకి రావడం ఈ ప్రాంత ప్రజల కల నెరవేరిందని తెలిపారు. రాష్ట్ర ఐటీ విప్లవకర్తగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో హైదరాబాదులో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే నూతన ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రత్యేక చొరవతో ఈ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి




ఏపీ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమన్నారు. ఏపీ రాష్ట్రంలోని విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన సంస్థ సీఈవో కు ఏపీ ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రజల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రాకతో బెంగళూరు ,హైదరాబాద్ తరహాలో ఏపీ ఐటీ రంగం అభివృద్ధి చెందడమే కాకుండా లక్షలాది మందికి ఐటీ ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సుమారు 15 బిలియన్ల భారీ పెట్టుబడి ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి రావడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ప్రపంచస్థాయి సాఫ్ట్ వేర్ రంగం ఏపీ లో ఉండడంవల్ల వచ్చే ఉద్యోగ అవకాశాలకు ఏమాత్రం కొరత ఉండదని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన రాజధానిగా నిలుస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఏపీకి రావడం నిజంగా చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం సహాయ సహకారాలు అందించిన మన ప్రధాని మోదీ,కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు, రాష్ట్ర ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ,గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కొరియన్ ,సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



చియ్యేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్, పిడి వేణుగోపాల్, ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల పిడి శ్రీ వాస్ రెడ్డి, పిడి ఆంజనేయులు, పిడి గౌసియా,ఉపాధ్యాయులు తదితరులు

**అనంతపురం క్రీడలు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పాఠశాల క్రీడల అండర్ 19 బాలికల క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపికైంది. అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని యశస్విని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్.ఎం.విశ్వనాథ్ తెలిపారు. స్టాండ్ బై గా సంధ్యని నియమించినట్లు తెలియజేశారు. బుధవారం పోలీస్ శిక్షణ కళాశాల మైదానం(పీటీసీ)లో జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య కార్యదర్శులు శ్రీనివాసులు (ఉమ్మడి అనంతపురం జిల్లా), లక్ష్మీనారాయణ (శ్రీ సత్య సాయి జిల్లా),ఎస్.ఎస్.బి.ఎన్ కాలేజ్ శ్రీ వాస్ రెడ్డి.పిడి, ఆంజనేయులు పిడి, గౌసియా పిడి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలికల క్రికెట్ పోటీల్లో



రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని యశస్విని (ఫైల్ ఫోటో )

బాగా ఆడిన ఆమెను రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమెను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. శ్రీకాకుళంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాలికల క్రికెట్ పోటీలకు ఇంకా తేదీలు ఖరారు కాలేదు. పి టి సి మైదానంలో ఫీల్డింగ్, బౌలింగ్, బ్యాటింగ్ లో జిల్లా బాలికలు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించారు. అనంతరం విద్యార్థిని ఎంపిక పట్ల పాఠశాల పిడి వేణుగోపాల్, ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఎంపికైన పదవ తరగతి యశస్విని నైపుణ్యంతో క్రికెట్ లో సత్తాచాటి రాణించాలని వారు కోరారు.

# ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేదు

## పలు అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం -నిర్లక్ష్యాన్ని, అవినీతిని సహించేది లేదన్న ఎమ్మెల్యే సునీత

**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
గత ప్రభుత్వంలో జరిగినట్టుగా ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు. కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ, తహసీల్దార్, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, వ్యవసాయం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, పౌరసరఫరాలు, రెవెన్యూ, ప్రాథమిక విద్య, విద్యుత్, డీఆర్డీఏ వెలుగు పథకం, స్త్రీ, శిశు సంక్షేమం, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖలపై సమీక్ష జరిగింది. తాగునీరు, పారిశుద్ధ్యం గురించి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య లేకుండా చేయాలన్నారు. కేవన్ పాళ్యం, నెమలివరం ఎస్సీ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కింద డబ్బు అందని వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. 433 మందికి ఇంకా మంజూరు చేయించాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఈక్రాప్ బుకింగ్ కూడా పూర్తి స్థాయిలో జరగాలన్నారు. గృహనిర్మాణశాఖ పై సమీక్ష నిర్వహించిన సమయంలో బిల్లుల ఆలస్యం గురించి చర్చించారు. ఒక్కో ఇంటికి కొంత నగదు వసూళ్లు చేస్తున్నట్టు కొందరు వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు మీద ఆరా తీశారు. అయితే




ఎక్కడా డబ్బు తీసుకోలేదని అధికారులు తెలిపారు. లబ్ధిదారులను కూడా పూర్తిగా అవగాహన కల్పించాలని ఎక్కడా ఎవరికీ డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో బిల్లులు కూడా త్వరగా మంజూరు చేయాలన్నారు. ఎలకుంట్ల, మద్దలచెరువు తాండ పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని విద్యాశాఖ అధికారులు కోరగా ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. విద్యుత్ శాఖ విషయానికొస్తే .. మండలంలో మొత్తం 30 విద్యుత్ పోల్లు అవసరమని అధికారులు చెప్పారు. పీఎం సూర్య ఘర్ పై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో రుణాలు తీసుకున్న కొందరు మహిళలు చెల్లింపులు చేయడం లేదని చెప్పగా.. వారిని వెంటనే పిలిపించి అవగాహన కల్పించాలని డీఆర్డీఏ అధికారులకు అప్పగించారు. కోనాపురం, నర్సంపల్లి, వేపుకుంటలో సచివాలయం కోసం స్థలాలు కావాలని పంచాయతీ రాజ్ అధికారులు కోరగా.. వెంటనే అందుకు సంబంధించిన స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే మండలంలో ఎక్కడా భూ సమస్యలు ఉండకూడదన్నారు. మరోవైపు జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో చేపట్టిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార వర్గాలను కూడా కలిసి జీఎస్టీ తగ్గింపుపై బోర్డులు ప్రదర్శించేలా చూడాలన్నారు.

# కర్నూల్ మెడికల్ కాలేజీలో ప్రపంచ అనాటమీ దినోత్సవం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 15)**ప్రభాతవార్తవైద్యులు శరీర నిర్మాణ శాస్త్రంలో పట్టు సాధిస్తే మంచి వైద్యులుగా రాణిస్తారు"... "అక్టోబర్ 15 ప్రపంచ అనాటమీ దినోత్సవం".... యువ వైద్యులు శరీర నిర్మాణ శాస్త్రంలో మంచి పట్టు సాధిస్తే రోగనిర్ధారణ,చికిత్సలో మంచి ఫలితాలు సాధిస్తారని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ అన్నారు. అక్టోబర్ 15 ప్రపంచ అనాటమీ దినోత్సవం సందర్భంగా మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వైద్యుడు మొట్టమొదటగా శరీర నిర్మాణ శాస్త్రాన్ని తెలుసుకుంటేనే వైద్యరంగంలో ముందుకు వెళ్లగలడని అన్నారు. ప్రపంచ ఆధునిక మానవ శాస్త్ర నిర్మాణ స్థాపకుడు ఆండ్రియాస్ వేసాలియస్ మరణించిన వారోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ అనారమీస్ట్స్ "గ్లోబల్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ అనాటమిని" 2025 సం. థీమ్ ప్రకటించిందని ఆమె తెలిపారు. విద్యార్థులు ప్రత్యేకంగా శరీర అంతర్గత నిర్మాణాలను బాడీ పెయింటింగ్స్ లో చూపిన విధానం చక్కగా వుందని, రంగులతో వేసిన విధానం బాగుందని కొనియాడారు. బాడీ పెయింటింగ్, శరీర అంతర్గత బాగాల ఆర్ట్ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ కమ్యూనిటీ విభాగపు అధిపతి డాక్టర్ సుధాకుమారి వ్యవహరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్, పి.జి డా. రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో అన్ని రంగాలలో రాణించాలి

## మండల మహిళా సమైక్య మహాసభలో ఎంపీడీవో

**అనంతపురం ఆత్మకూరు,
అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వయం సహాయ సంఘాల్లో మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ కాళ్లపై తామే నిలబడి, సమస్యలను ఎదుర్కొనే దిశగా, ఆర్థిక రంగంలో పయనించాలని ఎంపీడీవో లక్ష్మి నరసింహ పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం కావేరి మండల సమైక్య కార్యాలయంలో 25వ మండల వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ పేద మహిళలు ప్రవేట్ బ్యాంకులోను, కార్పొరేట్ సంస్థల్లోనూ అప్పులు చేశారన్నారు. అధిక



వడ్డీలు చెల్లించకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వయం సహాయక సంఘాలను
ఏర్పాటు చేసిందన్నారు. సంఘాలలో ఆర్థిక వనరులు చేకూర్చుస్తోందని అనేక రంగాలలో శిక్షణ ఇచ్చి మహిళలను చైతన్యవంతులుగా పరుస్తుందన్నారు. కావున ప్రతి మహిళ ఆర్థిక రంగంలో నైపుణ్యం సంపాదించాలని పేర్కొన్నారు. అనంతరం కెనరా బ్యాంక్ మేనేజర్ గురుమూర్తి మాట్లాడుతూ అధిక వడ్డీలతో అప్పులు చేయకుండా, ప్రభుత్వ ఆదేశాలు మేరకు బ్యాంకులు తగినంత తక్కువ వడ్డీతో రుణాల మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మావతమ్మ, మండల సమైక్య అధ్యక్షు రాలు,పెద్ద లక్ష్మీదేవి, భవానితోపాటు, మండల కమిటీ సభ్యులు, సీసీలు వెంకటనారాయణ శ్రీరాములు కొండయ్య అంజలి, అకౌంటెంట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌తో రాష్ట్రానికి పెట్టుబడుల వర్షం

## : ఎమ్మెల్యే బొండా ఉమ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోపెట్టుబడిదారుల నమ్మకం తిరిగి నెలకొందని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ కొరకు గూగుల్ సంస్థతో సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన ఒప్పందం ఢిల్లీలో కుదిరిందని ఆయన తెలిపారు. ఇది దేశం లోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా గుర్తింపుపొందిందని చెప్పారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ: “నాడు హైటెక్ సిటీతో హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలబెట్టిన చంద్రబాబు, నేడు విశాఖను ప్రపంచ డేటా హబ్‌గా తీర్చిదిద్దు తున్నారు. ఇది రాష్ట్రానికి చారిత్రాత్మక



ఘట్టం” అని అన్నారు. అత్యాధునిక డేటా సెంటర్ ఏర్పాటుతో %ూ×%, ఐటీ రంగాల్లో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాష్ట్ర యువతకు లభించనున్నాయని, యువత ఇక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు.
2024 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడిదారులలో విశ్వాసం పునరుద్ధాటించబడిందని, గతంలో సంకోచించిన ఎన్నో కంపెనీలు ఇప్పుడు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు సుమారు లక్ష కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయని తెలిపారు. “ఈ ఒప్పందాలు కేవలం కాగితాలపై మాత్రమే కాకుండా, వాటి అమలు కూడామొదలవుతోంది. రాష్ట్రానికి వచ్చిన ఈ పెట్టుబడులు అనేక రంగాల్లో అభివృద్ధికి దారితీస్తాయి” అని బొండా ఉమ అన్నారు.విశాఖను సిలికాన్ వ్యాలీగా మార్చే దిశగా తొలి అడుగుఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామి కంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ఇప్పటికే 17,000 టీచర్ పోస్టుల భర్తీతో పాటు, మరిన్ని అవకాశా లను యువతకుఅందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. “ఈ విజయం కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రజలందరికీ చెందింది. ఇది అభివృద్ధి దిశగా వేసిన మరొక బలమైన అడుగు” అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివ రావు, బీసీ సెల్ అధ్యక్షుడు ఇప్పిలి రామ్మోహన్, శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుడు దాసరి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)**
డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:“శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతి గా మాత్రమే కాకుండా అసాధారణ వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడిగా, యువతకు ప్రేరణగా నిలిచిన వ్యక్తిగా డాక్టర్ కలాం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, తాటి రామారావు, కోట పురుషోత్తం, మార్కపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భాజపా కార్యాలయంలో ఘన నివాళి

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)**
భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ గా ఖ్యాతిగాంచిన డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకుని నందిగామ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహిం చబడింది. ఎన్టీఆర్ జిల్లా భాజపా కార్యదర్శి పోరుగండి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, “డాక్టర్ కలాం విజ్ఞాన శాస్త్రంలో దేశానికి బలమైన పునాది వేశారు. ఆయన జీవితం అనేది ప్రతి యువతకు స్ఫూర్తిదాయకం. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, భారత రాష్ట్రపతిగా ఎదగడం ప్రతి భారతీయునికి గర్వకారణం. యువత ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు:
సీనియర్ నాయకులు ఎస్కే సైదా, నందిగామ పట్టణ పార్టీ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా భాజపా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, దేవరకొండ రమాదేవి, గంగోలు జయశ్రీ, తుటారి వెంకటకృష్ణ, ఎర్రగొర్ల లక్ష్మణ్, సుభాని, వెంకటేశ్వర రావు, రాఘవ తదితరులు.
అందరూ కలాం చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించి, ఆయన సేవలను స్మరించారు.



# గాంధీ శిల్ప బజార్‌కు విశేష స్పందన

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్15 (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రదర్శన, అమ్మకాలు %-% మిగిలిన నాలుగు రోజులు మాత్రమే “ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” %-% లేపాక్షి వీసీ %ఇ% ఎండీ ఎం.విశ్వ దేశీయ సాంస్కృతిక సంపదను భావితరాలకు పరిచయం చేయడం, హస్తకళా కళాకారు లకు మద్దతుగా నిలవడం లక్ష్యంగా అక్టోబర్ 10న ప్రారంభ మైన గాంధీ శిల్ప బజార్ కు విశేష స్పందన లభిస్తోంది.
ఈ బజార్ అక్టోబర్ 19వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కళాభిమానులు, హస్తకళా ఉత్పత్తుల ప్రేమికులు తప్పకుండా సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ పిలుపునిచ్చారు.

**బజార్ వేదిక :**
పటమట, విజయవాడ %-% మెరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం, ఎన్టీఆర్ సర్కిల్ సమీపం



**సమయం :**
ఉదయం 10:00 గం. %-% రాత్రి 9:00 గం.

**బజార్‌లో పొందగల ఉత్పత్తులు :**
దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ హస్తకళా మరియు చేనేత ఉత్పత్తులు %-
చీరాలు %ఇ% వస్త్రాలు: మంగళగిరి, పోచంపల్లి, గద్వాల్, సిద్దిపేట్, నారాయణపేట, చీరాల, కలం కారి, కోసా సిల్క్, బెంగాలీ కాటన్, లక్నో చికన్ వర్క్, నారాయణవరం, సంబల్పూర్ మొదలైనవి ఆభరణాలు %ఇ% ఇతర వస్తువులు: బాటిక్ ప్రింటింగ్, ప్యాచ్ వర్క్,



ఆప్లిక్ డిజైన్లు, ఖాదీ మెటీరియల్స్, బెడ్‌షీట్స్ మొదలైనవి
వనితల దుస్తులు: గాగ్రా చోళీలు, మధురై %ఇ% కాశ్మీరి సిల్క్ కూర్పులు

**అమ్మకాల లక్ష్యం :**
ఈ బజార్ ద్వారా రూ. 1 కోటి విలువైన అమ్మకాలు లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రూ. 40 లక్షల విలువైన ఉత్పత్తులు విక్రయమైనట్టు నిర్వాహకులు తెలిపారు.

## నందిగామలో గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)**ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు మెప్మా సంస్థ ఆధ్వర్యంలో నందిగామ పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ %-% “చేతులు శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యా నికి మేలు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులు దరిచేరవు,” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరు రాము, మెప్మా సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని చేతుల శుభ్రత పై అవగాహన పొందారు.



# గూగుల్ డేటా సెంటర్ రాకతో రాష్ట్రానికి సర్వతోముఖ అభివృద్ధి

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబరు 15 (రిపబ్లిక్ న్యూస్)**
1.33 లక్షల కోట్ల పెట్టుబడితో 2 లక్షల మందికి ఉపాధి %-% విశాఖ లో గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ స్థాపన జగ్గయ్యపేటనవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ క్లౌడ్ సంస్థ భారీ ఎఫ్‌డిఐ పెట్టుబడి తీసుకు రావడంపై రాష్ట్ర ప్రజలందరికీ గర్వించదగిన సందర్భమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పేర్కొన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “దేశంలోనే తొలిసారి ఏకంగా 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) విదేశీ పెట్టుబడిని రాష్ట్రానికి తీసుకురావడం గర్వించదగిన ఘట్టం. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ



మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది,” అని ఆయన చెప్పారు.
గూగుల్ డేటా సెంటర్ రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అభిప్రాయపడ్డ ఎమ్మెల్యే తాతయ్య, ఇది అమెరికా తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఎఐ హబ్గా రూపొందనున్నట్లు తెలిపారు. “ఈ కేంద్రం వల్ల వ్యవసాయం, వైద్యం, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయి. సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా విశాఖపట్నం గ్లోబల్ డిజిటల్ కనెక్టివిటీ హబ్‌గా మారుతుంది,” అని వివరించారు.
అలాగే, గూగుల్ సర్వీసులు %-% సెర్చ్, యూట్యూబ్, జీమెయిల్, యాడ్స్, క్లౌడ్ %-% అన్నీ ఇప్పుడు విశాఖపట్నం నుంచే ప్రపంచానికి అందించబడతాయని చెప్పారు.అయితే, ఇలా దేశం మొత్తం గర్వించదగిన పెట్టుబడిని కొన్ని రాజకీయపార్టీలు అడ్డుకోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “వైసీపీ నేతలు గూగుల్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుకోవడం మాత్రమే కాదు, తప్పుడు ప్రచారం చేయడం అనేది అభాసుపాలు చేసే చర్య,” అని విమర్శించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జగ్గయ్యపేట మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం గ్రామపంచాయతీ వద్ద ఫీల్డ్ అసిస్టెంట్ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభ




**కాకినాడ జిల్లా అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, శ్రీరాంపురం గ్రామపంచాయతీ వద్ద జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం 2026 - 2027 ఆర్థిక సంవత్సరం నాకు ఉపాధి శ్రామికులకు కల్పించబోయే పనులు విషయంలో ఏమేమి పనులు చేపట్టాలి ఎన్ని గంటలు నిర్వహించాలి మరియు నూతనంగా ప్రారంభించబోయే కొత్త పనులు విషయంలో ఇప్పటివరకు ఏమేమి పనులు చేపట్టారు, ఇకపై కొత్తగా చేపట్టే పనుల విషయంలో ఉపాధి శ్రామికులు చేయవలసిన పనులపై అనేక అంశాల పైన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రావి రమేష్, ఏపీఓ, రాజబాబు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ శ్రమకులు, గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# నందిగామలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 15: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో బుధవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ%) నుంచి మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో నిర్వహించారు. ఆరోగ్య సమస్య లతో బాధపడుతూ వైద్యం పొందిన 37 మంది లబ్ధిదారు లకు మొత్తం రూ.18,42,555 విలువైన చెక్కులు ఈ సందర్భం గా పంపిణీ చేయబడ్డాయి. లబ్ధిదారులు పడ్డ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే సౌమ్య వెంటనే స్పందించి, సిఫార్సు లేఖలతో కూడిన వివరాలను సీఎంఓ కార్యాలయానికి పంపించడంతో, తక్షణ సహాయం అందించవచ్చింది.
ఈ సందర్భంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య, “ప్రజల ఆరోగ్యమే నా ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి వేగంగా అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తాను” అని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మరియు



తమనియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం పాతాళగంగ మెట్ల సమీపాన చిరుతపులి మృత్యువాత ...

**.శ్రీశైల మండలం , అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్)**
మృతి చెందిన చిరుత పులినిచూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలిపిన స్థానికులు ...
తరచూ ఈమధ్య పాతాళగంగ మెట్ల సమీపాన కుక్కల కోసం తిరుగుతున్న చిరుత ...
సహజ మరణమా లేక విష ప్రయోగం జరిగిందా లేక ఇదేమైనా స్మగ్లర్ల పన అన్న కోణంలో పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు ...సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు ...



# “స్వచ్ఛమైన గాలికి - సమష్టిగా కృషి చేద్దాం!”

### ఈ నెల 18న “క్లీన్ ఎయిర్” థీమ్‌తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

### పర్యావరణహిత దీపావళిని జరుపుకుందాం %-% జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్15 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 18వ తేదీన, “క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి)” అనే ఇతివృత్తంతో జరగబోయే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల విజయవంతానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయా లని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో, జిల్లా మరియు మండలస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి, ఈ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.“స్వచ్ఛాంధ్ర” %-% సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ దిశగా



స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న 10 సూత్రాల లో ఒకటైన “స్వచ్ఛాంధ్ర”ను సాకారం చేయడంలో భాగంగా, ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక థీమ్‌తో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల థీమ్ %-% స్వచ్ఛమైన గాలి %గాలి కాలుష్య కారకాలను తగ్గించేందుకు హరిత విస్తీర్ణం పెంపు ప్రజలలో గాలి కాలుష్యం వల్ల కలిగే అనారోగ్య ప్రభావాలపై అవగాహనపబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, సౌర విద్యుత్ వినియోగం లాంటి పర్యావరణహిత మార్గాలపై ప్రోత్సాహం పర్యావరణహిత దీపావళి %-% టపాసుల వల్ల కలిగే మాలిన్యాన్ని నివారిస్తూ దీపాల వెలుగులతో సంబరాలు
“ఇది ఒక సమిష్టి కృషి కావాలి” అని పేర్కొన్న కలెక్టర్ %-% అధికారులు, సిబ్బంది కూడా ఈ మార్గంలో నడిచి, భావితరాలకు శ్వాసించదగిన గాలిని ఒక విలువైన బహుమతిగా అందించాలన్నారు.
ఈ సమావేశంలో డీపీవో పి. లావణ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి వేడుకలు

# నందిగామ బార్ అసోసియేషన్ హాల్లో ఘనంగా నిర్వహణ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్15 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, దేశ విశ్వనాగరికతకు మార్గనిర్దేశం చేసిన శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా, నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ %- %డా. కలాం శాస్త్రీయ పరిశోధన, రక్షణ రంగంలో సాంకేతిక అభివృద్ధికి అపారమైన సేవలందించిన గొప్ప విజ్ఞానవేత్త అని, ఆయన జీవితమే యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్లో శాస్త్రవేత్తగా చేరి, %ణ=ణూ%



కార్యదర్శిగా, ప్రధాన శాస్త్రీయ సలహాదారు డిగా బాధ్యతలు నిర్వహించిన తర్వాత, 2002లో భారత రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ప్రజల రాష్ట్రపతిగా విశేష గుర్తింపు పొందిన ఆయనకు అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణి బాబు, లైబ్రేరియన్ షేక్ ఆజాద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు చావలి సాంబశివరావు, వేమూరి వెంకట సత్యనారాయణ మూర్తి, దాసరి వెంకట్రావు, కర్ల నాగభూషణం, పెసరమిల్లి సురేష్, కొమ్మినేని మౌళేశ్వరరావు, గుర్రాల వెంకటరత్నం, గుడిశ సుమన్, బొడ్డు వెంకటేశ్వర్లు, బొబ్బిళ్ళ పాటి భాస్కరరావు, బలుసు పాటి సురేష్, పగిడాకుల కృష్ణ ప్రసాద్, న్యాయవాదుల గుమస్తాల సంఘం అధ్యక్షులు జక్కులూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరందరూ కలాం ఆశయాలను కొనసాగిస్తూ, సమాజానికి సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ : ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయాలి -అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

**: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం -ఎంపి అంబికా లక్ష్మీనారాయణ**









**అనంతపురం వైద్యం, అక్టోబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ రకాల వ్యాధులతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. ఆరోగ్య సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యం అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ తెలిపారు. బుధవారం ఉదయం అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఓ. ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది.కమిటీ కో-చైర్మన్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కో - చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ కన్వీనర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ కంటెంట్ డా కే .ఎల్. సుబ్రహ్మణ్యం, సభ్యులు డా. రఘునాథన్, శ్రీమతి విశాలా ఫెరర్, రవికాంత్ వెంకటరమణ, గంగారాం, నరసింహులు, రత్నమయ్య, డా. విజయశ్రీ డి ఎం హెచ్ ఓ డా. ఇ. బి .దేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జ్వరాల సీజన్ ఉన్నందున నిత్యం ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సిబ్బంది కూడా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆయా విభాగాల వైద్య అధికారుల ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం సర్జరీ కేసులకు సంబంధించి నిధుల మంజూరును ప్రస్తావించారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ప్రక్రియ వేగవంతం అవుతున్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆలస్యం అవడానికి కారణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ఆరోగ్యశ్రీ కేసులను ఎప్పటికప్పుడు వివరాలను నమోదు పూర్తి చేస్తున్నట్లయితే 100శాతం సత్ఫలితాలు సాధించవచ్చునని తద్వారా చెల్లింపులు కూడా నిర్ణీత సమయానికి వస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ వివరాల నమోదులో అలసత్వం వద్దని ఆన్ లైన్ విధానం ద్వారా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ముఖ్యంగా అవసరమైన వాటి ప్రతిపాదనలు పంపే విషయంలో సంబంధిత విభాగాల అధిపతులు మరియు సూపరిటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపర్ టెంట్లు సమన్వయంతో ప్రతిపాదన నివేదికలో తయారుచేసి వచ్చే సమావేశంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలోని ఎ.సి.లు, అగ్నిమాపక పరికరాలు తదితర వాటికై గతంలో సుమారు రూ.1.4 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని సంబంధిత శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోడ్ల నిర్మాణాల పనులకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పథకం గతంలో నిర్వీర్యంగా అయిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పథకం పటిష్టంగా అమలవుతున్నదని తెలిపారు. అందువల్ల పథకం అమల్లో భాగంగా చిన్న చిన్న సమస్యలను అధిగమించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులు కృషి చేయాలి అన్నారు.


పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కార్పొరేట్కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నందున వైద్యులు కూడా మనతో దృక్పథముతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని పార్లమెంట్ సభ్యులు పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా వైద్యులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రవికాంత్ రమణ తన ట్రస్టు ద్వారా 50 వీల్ చైర్ లను రోగుల సౌకర్యార్థం విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తదితరులు ఆయనను అభినందించారు.ఈ సమావేశంలో డిసి ఎస్ ఆర్ఎంవో డా.హేమలత, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్, సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపరిటెండెంట్డా. బెనా డిక్ట, ఎం ఎస్ ఐ డి సి డి ఇ నవీన్ కుమార్ డా.ఆత్మరామ్, డా. సతీష్, వివిధ వైద్య విభాగాలకు చెందిన అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలతో చంద్రబాబు కళ్లు తెరిపిద్దాం

## పీపీపీ విధానాన్ని విరమించుకోవాలి

## వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని. ఆయన ఉన్నత ఆశయానికి గండికొడుతున్న కూటమి సర్కార్ వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి చంద్రబాబు కళ్లు తెరిపిద్దామని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం రాప్తాడు మండలం ఎం. బండమీదపల్లి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించేందుకు, ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసేందుకే గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడితే వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేసి నీర్వీర్యం చేస్తోందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేసి రూ.వేల కోట్లు దండు కోవడానికి చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. దీనికి నిరసనగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. జగనన్న మరో రెండు అడుగులు ముందుకేసి రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. జగనన్న హయాంలోనే 5 కళాశాలలను నిర్మించి అడ్మిషన్లు మొదటు పెట్టి తరగుతులు మొదలయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగిలిన 12 కళాశాలల్లో అడ్మిషన్లు వద్దంటూ కేంద్రానికి లేఖ చంద్రబాబు రాశాడని, నిర్మాణాలు కూడా ఆపేయాలని జీఓ ఇచ్చారన్నారు. తాజాగా వాటిని ప్రైవేటు వ్యక్తలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.కొత్తగా వచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పూర్తయితే లక్షమందికి ఉపాధి లభించేందన్నారు. పైసా ఖర్చు లేకుండా ఏటా 5 వేల మంది వైద్యులయ్యే అవకాశాన్ని చిదిమేశారన్నారు. చంద్రబాబుకు అమరావతిలో రాజధాన్ని నిర్మాణంలో ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీలపై లేదన్నారు. అమరావతిలోని టీడీపీ నేత భూములకు దరలు పెంచుకునేందుకే రాజధాని నిర్మాణాంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలో తెచ్చిన రూ. లక్షల కోట్లు అప్పులు ఏంచేశారని ప్రశ్నించారు. జగనన్నకు మంచి పేరు వస్తుందనే కక్షతోనే చంద్రబాబు కుట్రపూరితంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగిస్తున్నారని విమర్శించారు.జగనన్నకు రాప్తాడు నియోజకవర్గాన్ని గిఫ్ట్ గా ఇచ్చేద్దాం రాష్ట్రంలో రాప్తాడు నియోజకవర్గాన్ని వచ్చే ఎన్నికల్లో అత్యదిక మోజార్టీతో గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఎం.బండమీదపల్లి గ్రామానికి రూ.కోటి రూపాలయతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. మళ్లీ జగనన్న సీపీఎం అయితేనే మన గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

# మండలంలో 13 మంది ఉపాధ్యాయులు నియామకం

**చౌడేపల్లి అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్**



మండలంలో నూతనంగా 13 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు ఇటీవల జరిగిన డీఎస్సీలో మండలానికి 13 మంది ఉపాధ్యాయులను కేటాయించినట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు. దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ భర్తీ జరిగినట్లు అయింది.కాగా మరిన్ని పాఠశాలల్లో ఏకోపాధ్యాయ బడులు ఉన్నాయని వాటిని సైతం ప్రభుత్వం భర్తీ చేస్తుందన్న ఆశాభావంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు.

# రేపు కబడ్డీ జట్ల ఎంపిక

**చౌడేపల్లి అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని పంచాయతీ కేంద్రం చాలా ఉన్నత పాఠశాలలో ఈనెల 17న కబడ్డీ జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు రేణుక తెలిపారు. ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో భాగంగా పలమనేరు డివిజన్ స్థాయిలో అండర్ 14, 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంటు ఎంపిక నిర్వహించబడుతుందన్నారు. ఈ పోటీలో పలమనేరు డివిజన్ కు సంబంధించిన పది మండలాల నుంచి 44 జట్టులో పాల్గొంటారని తెలియజేశారు.అండర్ 17 బాల బాలికలు 55 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలని అదేవిధంగా అండర్ 14 బాలురు 51 కిలోలు బాలికలు 48 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలన్నారు. అలాగే వారిని తీసుకువచ్చే ట్రైన్ మేనేజర్లు తప్పనిసరిగా ఫామ్ ఏ మిడ్ డే మీల్స్ అక్విటెన్స్ తప్పకుండా తీసుకురావాలని తెలియజేశారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేంద్ర బాబు, మండల కోఆర్డినేటర్ వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# రూ. 12 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ఆలయ కమిటీ, ఈఓ, డీఈ శ్రీనివాసులు, పూజారులు ఎమ్మెల్యే సునీతను కలిశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేతో కలిసి పలు అంశాల పై చర్చించారు. మొత్తం ఆలయ నిర్మాణానికి 12కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని వివరించారు. ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఎంత నిధులు, కామన్ గుడ్ ఫండ్ నుంచి ఎంత నిధులు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే ఆలయం తరుపున కొంత మొత్తం మ్యాచింగ్ గ్రాంట్ ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వారు తెలిపారు. మిగిలిన నిధులకు సంబంధించి ఎలా చేయాలన్న దానిపై చర్చించారు. దీనిపై త్వరలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలుద్దామని ఎమ్మెల్యే సునీత చెప్పారు. ఆలయానికి కావాల్సిన నిధులు తెప్పించేలా కృషి చేస్తానన్నారు.

# ఏపీఐఐసీ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం కలెక్టరేట్,అక్టోబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రభుత్వ కార్యక్రమాలను ఆయాశాఖల ద్వారా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్షిప్ డ్రైవ్ లో భాగంగా రూపొందించిన ప్రచార వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా జరగాలని సూచించారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మంచి వాతావరణం తో పారిశ్రామిక వాడల ఏర్పాటు పెట్టుబడిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు సహకారాలు అందించుట తదితర అంశాలలో ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మరి ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో పరిశ్రమల అభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేటి నుండి నవంబర్ 15 వరకు ఒక నెల రోజులపాటు జిల్లావ్యాప్తంగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్నర్ షిప్ డ్రైవ్ ను విజయంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు మరియు పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత పారిశుద్ధ్య చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారితో పాటు ఏపీఐఐసీ అనంతపురం శాఖకు సంబంధించి ఎస్.వి.ఎస్.ఎస్. నాగ కుమార్. జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ. మల్లికార్జున మేనేజర్, జి. శివ మోహన్ కృష్ణ, జూనియర్ మేనేజర్. ఎం.వి. సాయి సాగర్, సీనియర్ ఐటి అసోసియేట్, సోమశేఖర్ జూనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే






**గుత్తి అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎంపీపీస్ పాఠశాల యందు హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీడీఓ ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ మంచి అలవాట్లను విద్యార్థులు అలవర్చుకోవాలి అని అలాగే హ్యాండ్ వాషింగ్ చేసుకోవడం వల్ల ఆరోగ్యం గా ఉంటాము అని తెలియజేశారు. అలాగేఎంఈఓ ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కు మంచి,చెడు ల మధ్య వ్యత్యాసాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, ఉపాద్యాయులు ప్రదీప్ ,సత్యనారాయణ, కృష్ణమూర్తి,నాగరాజ కో ఆర్డినేటర్లు జ్యోతి,భూ లక్ష్మీ పాల్గొనడం జరిగినది.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు



**గుత్తి అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 94వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్. ఏ.పి.జె అబ్దుల్ కలాం చిత్ర పటానికి సెక్రెటరీ రామ్ మోహన్, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. స్వర్ణాంబ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్ట తను ఇనుమడింప జెసి ,భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక పితామహుడు, అపర మేధావి, నిరాడంబరునికి ఘనంగా నివాళులర్పిచుకుందా ము అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, శామ్యూల్, లక్ష్మి నారాయణ రెడ్డి, మద్దులేటి, దేవదాస్,నారాయణ శెట్టి,నరసింహులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం




**అనంతపురం వైద్యం, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఈ.బి.దేవి ఆధ్వర్యంలో కార్యక్రమ అధికారి డాక్టర్ జి.నారాయణస్వామి పర్య వేక్షణలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం కార్యక్రమాన్ని డీఈఐసీ ప్రాంగణంలో పుట్టుకతో వచ్చు వివిధ రకాల లోపాలు గల పిల్లలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీఈఐసీకి విచ్చేసిన పిల్లల ద్వారా చేతులు శుభ్రత యొక్క ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ జి.నారాయణస్వామి మాట్లాడుతూ "చేతులు సరిగ్గా కడుక్కోవడం అనేది రోగాల నివారణకు ముఖ్యమైన చర్య. చిన్నప్పటి నుంచే పిల్లల్లో పరిశుభ్రత అలవాట్లను పెంపొందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు" అన్నారు. అనంతరం పోషకాహార లోపాన్ని అధిగమించ వచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా పిల్లలకు చేతులు శుభ్రపరచుకొనే విధానాన్ని ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, డీఈఐసీ దంత వైద్యులు ముత్యాలమ్మ, మేనేజర్ డి.రజిత, చైల్డ్ సైకాలజిస్ట్ సుందర్ రావు, సిబ్బంది కలసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నందిగామ నుండి కర్నూలు ప్రధాని సభకు బయలుదేరిన బస్సులు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణం ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం, రేపు కర్నూలు లో జరగనున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" పై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు నందిగామ నుండి రిసోర్స్ పర్సన్లు బయలుదేరనున్నారు.ఈ కార్యక్రమం మెప్మా వారి ఆధ్వర్యంలో నిర్వహించబడు తోంది. రిసోర్స్ పర్సన్లు కర్నూలు కు ప్రయాణించేందుకుఏర్పాటైన బస్సులను నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మార్వో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు, పట్టణ బీజేపీ అధ్యక్షులు రామకృష్ణ, మెప్మా సిబ్బంది, మహిళా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పోలీస్ శంకర్ కి వైసీపీ నేతల నివాళి



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు పట్టణం 3వ వార్డుకు చెందిన చేనేత కార్మికుడు పోలీస్ శంకర్ (వయసు 50) అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ఆదేశాల మేరకు 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లి గారు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , శ్రీమతి బుట్టా రేణుక గారి పిఎ సందీప్ ,29వ వార్డు ఇంచార్జ్ పామయ్య,మాజీ కౌన్సిలర్ మాల మధు బాబు,, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి. షరీఫ్, తదితరులు పార్టీ నేతలు మరణించిన శంకర్ గారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో భాగమయ్యారు. వారికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ తెలిపారు.

## మేకలపైకి దూసుకెళ్లిన బస్సు

### -12 మేకల మృతి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 15,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు మండలం హనుమాపురం సమీపంలో దారుణం జరిగింది. గొర్రెల కాపరి తిమ్మప్ప మేకల మంద రోడ్డుపైకి రావడంతో అతివేగంగా దూసుకొచ్చిన బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో 12 మేకలు మృతి చెందగా, మరికొన్ని గాయపడ్డాయి. జీవనాధారం కోల్పోయిన తిమ్మప్ప తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుడికి అధికారులు స్పందించి సహాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించండి :ఎమ్మెల్యే దగ్గుపాటి

### కలెక్టర్ అధ్యక్షతన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీసమావేశం

### హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, కమిటీ సభ్యులు



**అనంతపురం వైద్యం, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వాసుపత్రిలో గతం కంటే సౌకర్యాలు మెరుగు పడ్డాయని రోగులకు మెరుగైన వైద్యం అందుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఛైర్మన్ గా ఉన్న కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కో ఛైర్మన్ హోదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్, డిఎంహెచ్వో, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్, ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి చర్చించారు. మరోవైపు ఆసుపత్రిలో ఉన్న బెడ్స్ కంటే అడ్మిషన్ లో ఉండే పేషెంట్లు ఎక్కువగా ఉన్నారని వైద్యులు ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ పరిస్థితిని అధిగ మించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మెరుగు పరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆసుపత్రిలో అధ్వాన్న పరిస్థితులు ఉండేవన్నారు. గత 10నెలల నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చిందని గతం కంటే ఆసుపత్రిలో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ప్రస్తుతం 15 కోట్ల రూపాయలతో పనులు కూడా జరుగుతున్నాయన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఇతర సిబ్బందిని త్వరలోనే నియామకాలు జరుగుతాయన్నారు. అవసరమైన ఎక్విప్మెంట్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకొస్తామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించిన నిధుల గురించి కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, డిఎంహెచ్వో ఈ.బి. దేవి, ఆర్ఎంవో డాక్టర్ హేమలత, సభ్యులు కోణంకి గంగారం, విశాలా ఫెర్రర్, రవికాంత్ వెంకటరమణ, రత్నమయ్య, వైద్యులు, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా డిసిసి పదవి కోసం ఆశావాదులు ఎదురుచూపులు

**-కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక..**
**-అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి ..నీలం మధు ముదిరాజ్.**





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 15 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం లో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం..కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ..కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట లైత్ ఫ్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు గార్ల ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలా బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి



అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, %×చీుఖజ% జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మల్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ .

**-విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి. -సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి.**






**జగిత్యాల, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్:-**
ఈ సందర్భంగా ఎస్పీ.. పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు.




# గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 15)**
గిరిజన సంక్షేమ శాఖ మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి , ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా లోని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ముఖాముఖి చర్చ జరిపారు.

**సందర్శనలో ప్రధాన విషయాలు:**
ప్రభుత్వానికి వచ్చే తరువాత విద్యార్థులకు ప్రతి రోజు మూడు పూటల నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులకు సరఫరా అయ్యే యూనిఫార్మ్, పుస్తకాలు మరియు ఇతర అవసరమైన వస్తువులు సకాలంలో అందుతున్నాయా అని పరిశీలించగా, విద్యార్థులు అన్ని సరఫరాలు సముచితంగా అందుతున్నాయని తెలిపారు.విద్యార్థులు డార్మిటరీ సరిపడేదిగా లేనట్టుగా సూచించగా, పాఠశాల పక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో కొత్త డార్మిటరీ నిర్మాణం కోసం డివిజినల్ ఇంజినీర్, ఐటీడీఏ, శ్రీశైలం కు అంచనా వ్యయ ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.4. డివిజనల్ ఇంజినీరు, ఐటీడీఏ , శ్రీశైలం వారి ద్వారా పంపిన అంచనా వ్యయమునకు చెందిన పరిపాలనా మంజూరు ఉత్తర్వులను జారీ చేస్తాము అని హామీ ఇచ్చినారు. తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చినారు.
నాణ్యమైన విద్య అందించాలని ప్రిన్సిపాల్ కు మరియు ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చినారు.
వంటగదిని కూడా సందర్శించినారు. బాగా నిర్వహిస్తున్నారని తెలియజేసినారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తెలకించడము జరిగినది. డీఎస్సీ -2025 ద్వారా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్యనూ అందించాలని తగిన సూచనలు ఇచ్చారుఈ పాఠశాలకు విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుకొనుటకు కొత్తగా టెలిఫోను (లాండు ఫోను) సౌకర్యము కల్పిస్తామని హామీ ఇవ్వడము జరిగినది.



ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత గూగుల్ సాఫ్టవేర్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ కు వస్తున్నదని మరియు ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు ఈ ప్రభుత్వము కల్పిస్తున్నదని కావున, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి, కర్నూలు పై తెలిపిన విషయాలను వివిధ దిన పత్రికలలో ప్రచురింతించాలని ప్రజలకు చేరవేయాలని ఆమె అధికారులకు సూచించారు

# ప్రారంభానికి ముస్తాబైన

# ఎన్ హెచ్ 340 సి రుద్రవరం టోల్ ప్లాజా.

**నేడు ప్రారంభం కానున్న నేషనల్ హైవే 340సి పనులను పరిశీలించడానికి వచ్చిన ఎన్ హెచ్ ఏఐ అధికారులు**

**ఏపీసీజిఎం, ఏపీజిఎం లకు ఘన స్వాగతం పలికిన పి.ఎస్.కె కంపెనీ సీఈవో, పిడి.**



**పాములపాడు అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామం దగ్గర నేషనల్ హైవే 340 సి రహదారిపై అధికారుల ఆధ్వర్యంలో పి ఎస్ కే కంపెనీ వారు నిర్మించిన టోల్ ప్లాజా అన్ని హంగులతో ప్రారంభానికి ముస్తాబు అయింది.నన్నూరు దగ్గర ఈ జాతీయ రహదారి 340 సి ఏర్పాట్లను పరిశీలించడానికి ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు- న్యూఢిల్లీ నుండి వచ్చిన ఏపీసిజిఎం- వరుణ్ అగర్వాల్, విజయవాడ నుండి వచ్చిన ఏపీజిఎం- ఆర్.కె.సింగ్, పిఎస్కె వైస్ ప్రెసిడెంట్- రాజేంద్రప్రసాద్ లకు పి ఎస్ కె కంపెనీ సీఈవో- పుట్టా.ప్రసాద్, నేషనల్ హైవే పిడి-పద్మ, లు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి, ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ జాతీయ రహదారి 340 సి మీద నిర్మించిన రుద్రవరం టోల్ ప్లాజా ను పీఎం- నరేంద్ర మోడీ, సీఎం- చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్ సహకారంతో నేడు నేషనల్ హైవే అధికారులు ప్రారంభం చేస్తారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారి టి.ఎల్- శ్రీనివాస్, పిఎస్కె కంపెనీ పీఎం- చంద్రమౌళి, తదితర నేషనల్ హైవే అధికారులు, పి ఎస్ కే కంపెనీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# శ్రీ రాఘవుడి హుండీ ఆదాయం 4.27లక్షలు



**మంత్రాలయం, అక్టోబర్, 15,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం హుండీ ఆదాయం 4,27,09,103 వచ్చినట్లు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మొత్తం 29 రోజుల గాను హుండి లెక్కింపు భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కరెన్సీ4,,14,69,003 నాణెములు 12,40,100 బంగారం (121 గ్రాములు), వెండి 859 గ్రాములు వచ్చినట్లు మేనేజర్ తెలిపారు.

# అక్రమ ఇసుక తరలింపు 3 ట్రాక్టర్లు సీజ్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 15,(రిపబ్లిక్ న్యూస్):**
నందవరం నాగలదిన్నెలో మంగళవారం పోలీసులు అక్రమ ఇసుక రవాణాపై దాడులు నిర్వహించి, మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ఓటి మహేష్ ట్రాక్టర్ యజమానులకు రూ. 2,000 చొప్పున జరిమానా విధించారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి, యజమానులు, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కేశవ హెచ్చరించారూ.

# మోదీ పర్యటన విజయవంతం చేయాలి

**-పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన బిజెపి**



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 15, (రిపబ్లిక్ న్యూస్):**
మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు 16 కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. మొట్టమొదటిసారిగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు.అనంతరం, కర్నూలులో జరిగే భారీ బహిరంగ సభలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజా సంక్షేమంపై రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వనున్నారు.జి ఎస్ టీ సరళీకరణద్వారా ధరలు తగ్గడం ప్రజలకు ఉపశమనం కలిగించిందని ఆయన కొనియాడారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంనుండి 5000 మంది బిజెపి కార్యకర్తలు తరలివస్తారనిఈ సభ లో దాదాపు 3,00,000 లక్షల ప్రజలకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి దాదాపుగా 5000 బస్సులు, ప్రైవేట్ వాహనాలు, అక్కడ వ్యవస్థ మొత్తం కూడా అధికారుల పర్యవేక్షణలో జరగబోతుంది. కావున బిజెపి, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, పట్టణ మరియు ఎమ్మిగనూరు మండలం ఇన్చార్జ్, 21 వార్డు కౌన్సిలర్ విజిఏ దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు అయ్యప్ప రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్, 19వ వార్డు ఇంచార్జ్ శిల్పి భాస్కర్, 6 వార్డు ఇంచార్జ్ కాసింనాయుడు బీజేవైఎం మాజీ అధ్యక్షులు లోకేష్ , రవి, బోయ భీమన పాల్గొన్నారు

# మోదీ సభను విజయవంతం చేద్దాం

**డాక్టర్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి**






**ఎమ్మిగనూరు,, అక్టోబర్, 15,(రిపబ్లిక్ న్యూస్)** 16న కర్నూలు జిల్లాలో ప్రధాని జీఎస్టీ సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి జనసమీకరణ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా విచ్చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గారితో పలు అంశాలపై చర్చించారు.

# దేశ ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీనీ కర్నూలు రప్పించి

# రాయలసీమ కరువు కష్టాలు చెప్పాలన్న బైరెడ్డి కోరిక.

## తండ్రి బైరెడ్డి కోరిక నెరవేరుస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 16,(రిపబ్లిక్ న్యూస్):**భారత ప్రధాన మంత్రి హెూదాలో నరేంద్రమోడీనీ కర్నూలుకు రప్పించి రాయలసీమ కరువు కష్టాలు విన్నవించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రధాన కోరిక.రెండున్నర ఏళ్ల క్రితం బైరెడ్డి రాజశేఖరరెడ్డి భారతీయ జనతా పార్టీలో ఉంటూ కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా ఉండేవారు.
కర్నూలు కన్వెంక్షన్ హల్ లో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ 8 జిల్లాల నుంచి రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనీ రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, రాష్ట్ర బడ్జెట్ లో జనాభా ప్రాతిపధికనా రాయలసీమకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని, 2004 రాష్ట్ర విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడ్డ జిల్లాల కోసం ఖుందేల్ తరహా రూ. 50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజ్ నిధులు కేంద్రం విడుదల చేసి అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమను అభివృద్ధి చేయాలని, కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేసిన తెలంగాణలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల, జమ్మలమడుగు వరకు 167%ఖ% జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలను



కలుపుతూ నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద రూ. 1200 కోట్లతో కృష్ణానదిపై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన) మంజూరు చేసింది. ఈ తీగల వంతెన వల్ల రాయలసీమ కరువు కు పరిష్కారం ఉండదని, ఐ కానిక్ బ్రిడ్జి స్థానంలో (తీగల వంతెన బదులు) బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 %ఏీజ% నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు అంది తాగునీరు, సాగునీరు అందుతుందని, శ్రీశైలం ప్రాజెక్టుకు ఈ బ్రిడ్జి కం బ్యారేజ్ రక్షణగా ఉంటుందనీ, తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, నాగర్ కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ లోని 8 జిల్లాల్లో శాశ్వత కరువు నివారణకు ఉపయోగపడుతుందనీ,ఇది సాధ్యం కావాలంటే దేశాభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని, తాను, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డిలం బీజేపీ రాష్ట్ర కమిటీలో ఉన్నాం, బీజేపీ కేంద్రకమిటీ దృష్టికి తీసుకెళ్లి కర్నూలులో బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించి మన రాయలసీమ కష్టాలు మోడీకే విన్నవించుకుందాం అని రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులుగా రాయలసీమ ఉద్యమకారుల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రశంగించారు.
అయితే సాధారణ ఎన్నికలు రావడం, టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డిని టీడీపీలోకి ఆహ్వానించడం, బైరెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరికి నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం, భారీ మెజారిటీతో టీడీపీ ఎంపీగా డాక్టర్ బైరెడ్డి శబరి విజయం సాధించడం విధితమే.
ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్. శివ చరణ్ రెడ్డిలు ప్రధానమంత్రి నరేంద్రమోడీనీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం భూ కైలాసంగా విరాజిళు తున్న శ్రీశైలం వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలని ఆహ్వానించారు.
ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతుల ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటన ఈ నెల 16 వ తేదీ ఖరారు అయింది.దీంతో రాజకీయ అపర చాణుక్యుడు, సుధీర్గ పరిపాలన అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను రాష్ట్రాభివృద్ధికి ఉవయోగించుకునేందుకు ప్రణాళికవేసి శ్రీశైలం దర్శనం అనంతరం కర్నూలులో భారీ బహిరంగసభ ప్రధానమంత్రి కోసం ఏర్పాటు చేశారు.

# ఇరిగేషన్ రిటైర్డు ఇంజనీర్ సుబ్బారాయుడు మృతికి

# మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ఘన నివాళి.

**సుబ్బారాయుడు రాయలసీమకు చేసిన మేలు మరువలేనిది.**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 15,(రిపబ్లిక్ న్యూస్):**ఎడారి లాంటి రాయలసీమకు చుక్క నీరు అందినా బ్రతుకుతాం అన్న ఆశతో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే రాయలసీమ ఉద్యమకారులకు తనున్నానని భరోసా ఇస్తూ, ఉద్యమకారులకు సలహాలు, సూచనలు ఇస్తూ నిజమైన రాయలసీమ బిడ్డగా ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు నిలిచారని, ఆయన మృతి రాయలసీమ ఉద్యమానికి తీరనిలోటని, ఆయన ఆశయం సాధించేందుకు ప్రతి రాయలసీమ ఉద్యమబిడ్డ పనిచేస్తారని రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.బుధవారం కర్నూలులో మృతి చెందిన రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ సుబ్బారాయుడు పార్థివదేహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేదరికి నిర్ములన, రైతుకు నీరు అందిస్తే తను బ్రతుకుతూ దేశానికి అన్నం పెడతాడన్నా నమ్మకం సుబ్బారాయుడు ఆలోచన అన్నారు. రాయలసీమలోని అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వంతో కలిసి సుబ్బారాయుడు రూపాకల్పన చేశారాని, కొన్ని సాధించినా మరికొన్ని ప్రభుత్వం వద్ద ప్రతిపాధనలలోనే ఉన్నాయని వాటిని సాధించి సుబ్బారాయుడుకు అంకితం ఇస్తామని, సిద్దేశ్వరం వద్ద కృష్ణానది పై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం సుబ్బారాయుడు ఆశయం అని వాటిని సాధించేందుకు రాయలసీమ ఉద్యమకారులుగా ముందుంటామని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు ఇస్తే బ్రతుకుతారు అని పాలకులకు తెలిసినా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు. రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు సాధించి కరువును శాశ్వతంగా తరిమిన నాడే ఇంజనీర్ సుబ్బారాయుడుకు నిజమైన నివాళి అని బైరెడ్డి అన్నారు. రాయలసీమ ఉద్యమనాయుడు సీమ కృష్ణ, వేముల శ్రీధర్ శెట్టి తదితరులు ఉన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఎ.పి.జె అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)** భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు దైనందిన జీవితంలో విజయం సాధించడానికి ప్రతివారు కోరిక, నమ్మకం, ఆశ పెట్టుకోవడం అనే మూడు అంశాలపై పట్టు సాధించాలి అని అబ్దుల్ కలాం చెప్పారని అన్నారు .ఒక సాధారణ కుటుంబంలో జన్మించి బాల్యంలో అనేక కష్టాలను ఎదుర్కొని ఒక గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగారని వివరించారు. భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన, ఆధునీకరణకు చేసిన కృషికి 1997 లో కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ,జి.తరంగిణి,ఎ.రజిత,యస్.శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇటిక్యాల లో వృక్ష రక్షకులు ప్రకృతి అభిలాషులకు భగవద్గీతల ప్రదానం.

**ుప్రపంచంలోనే చెట్లలో, ప్రకృతి లో భగవంతున్ని దర్శించేది కేవలం సనాతన ధర్మమే...**

**-రాయికల్ మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి...**





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 15, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల లో చెన్నమనేని వంశీయులు పెంచిన 20 సంవత్సరాల రావి వృక్షాలను పీకివేయడంతో మనసొప్పక చెన్నమనేని హింవంతరావు ప్రకృతి ప్రేమికుడయినా, సంకిశాల సత్యం ను సంప్రదించగ వాటికి పునర్జన్మ ను ట్రాన్సలోకేషన్ పద్ధతి లో బతికించడం, వాగోడ్డుకు వృధా గా వున్నా ఎకరం ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా గంగా దేవి గుడిని పార్క్ ను నిర్మించ సుంకిశాల సత్యం గౌడ్ ను, కొమ్ము అదిరెడ్డిని, కొక్కు శేఖర్ లను ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, టి.వై.ఎం.ఎస్.ఈ
యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ లు గ్రామ పెద్దలు మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కొమ్ము రాధ ఆదిరెడ్డి, విడిసి చైర్మన్ అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ల చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి భగవద్గీతల ప్రదానం చేయించారుఈ సందర్భంగా మాజీ ఎంపిపి వారందరు మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః అన్న సూత్రాన్ని సార్ధకత చేస్తూ చెట్లను వృక్షాలను రక్షించడం అభినందనీయమని,ప్రపంచంలోనే చెట్లలో ప్రకృతి లో భగవంతున్ని దర్శించడం, పూజించడం, పరమాత్ముడు సర్వాంతర్యామి అని విశ్వసించి ఆరాధించడం కేవలం సనాతన ధర్మంలోనే కనిపిస్తుందిని, లోకా సమస్తా, సర్వేజనా సుఖినోభవంతు అనే ఆచరణాత్మకత కలిగిన మహోన్నత ధర్మం మనదని, ప్రకృతిని, మన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. ట్రాన్స్ లొకేషన్, ట్రాన్స్ ప్లాంటేషన్ లో ఈ పార్కు ఏర్పాటు లో గంగామాత ఆలయ నిర్మాణం లో సుంకిశాల సత్యం, కొమ్ము ఆదిరెడ్డి, కొక్కు శేఖర్ కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

# కుక్కలు "బాబోయ్" కుక్కలు

## అంటు బయపడుతున్న రాయికల్ పట్టణ ప్రజలు

**రాయికల్ పట్టణం, అక్టోబర్15, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పిచ్చి కుక్కల బెడద ఎక్కువైంది ఈ మధ్యలో మూడో వార్డులో ఐదుగురుని కరిసి%శీ%ది ఇందులో ముఖ్యంగా డాక్టర్ను కూడా కుక్క కరిసింది పట్టణంలో మునిసిపాలిటి లో కుక్కలు విపారితంగా పెరిగిపోయి మెయిన్ రోడ్ పై వాహనదారుల ను కూడా కరువాడము జరుగుతుంది రాయికల్లో ఉన్న చికెన్ సెంటర్లు మటన్ షాపులు చాపల మార్కెట్లో వద్ద కుక్కలు విపరీతంగా వున్నాయి ముఖ్యంగా ఇటిక్యాల రోడ్ లో చాపల మార్కెట్ లో కూడ ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి ఈ విషయంలో మున్సిపల్ అధికారులు చూచిచూడనట్టుపోవడం రోడ్డుపై నడిచే ప్రజలు మోటర్ వహణాలచోదకులకు వెంబడించి కుక్కలు కరుస్తున్నాయి దీనికి శాశ్వత చర్య లేదా అని పలువురు ప్రజనాయకులు అంటున్నారు ముఖ్యంగా చికెన్ సెంటర్లు మటన్ షాపుల చాపల మార్కెట్లు మున్సిపల్ అధికారులు తప్పనిసరిగా రోజువారీగా చాపలు మటన్ చికెను షాప్ ల ఈ మూడు ప్రాంతాల్లో తనికీలుముమ్మరము చెయ్యాలి సమస్య ఏక్కువ కోళ్లకు సంబంధించిన జాలిలు భారత్ గ్యాస్ ప్రక్కన రోడ్డుపై ఉంచకుండా అన్ని షాప్లా లోపలి బాగానా ఉంచుకోవాలని ఒక్కొక్క చికెన్ షాప్ వద్ద ఐదు నుండి



10 కుక్కలు చూస్తూ ఉంటాయి మోటర్ సైకిల్ వాళ్ళను కింద పడకొట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. దీనికి మాత్రం చికెన్ సెంటర్లు మటన్ షాపు చాపల మార్కెట్లో రోజువారి తనిఖీలు మున్సిపల్ అధికారులు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఈ మధ్యన మున్సిపల్ కమిషనర్ మనోహర్ లు గౌడ్ ఈ విషయమై అడిగినప్పుడు చికెన్ సెంటర్లకు మటన్ షాపులకు చాపల మార్కెట్ వాళ్లకు మాత్రం చికెన్ సెంటర్ల వద్ద చేపల ముక్కలు గాని చికెన్ ముక్కలు గాని మటన్ ముక్కలు గాని వేయవద్దని వేసినవారికీ ఒక్కొక్కరికి 5000రూపాయలు జరిమానా విధిస్తానాని ఆయన చెప్పారు ఏది ఏమైనా చికెన్ సెంటర్ వద్ద మటన్ షాప్ వద్ద చేపల మార్కెట్లో చేప ముక్కలు గాని చికెన్ ముక్కలను వేసి నట్లయితే ఆ ఫోటో దించి టెలిఫోన్ల వాట్ షాప్ ద్వారా ఈ నెంబర్ పై 8919777985 అలా ముక్కలు వేసినప్పుడు ఎవరు చేసిన వారికి 5000 జరిమానా ఉంటుంది అని ఈ సందర్భంగా అన్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పై చికెన్ సెంటర్ లపై మటన్ షాపు వద్ద ఉన్న చాపల షాపులలో మీరు ఆకస్మిక తనిఖీలు చేసి అట్టి లైసెన్స్ రద్దు చేస్తూ అలాగే చికెన్ సెంటర్ కు వెయ్యి నుండి 5000 జరిమానా వేస్తామని గతంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తెలిపారు కానీ అది మాత్రం అమలులోకి రాలేదు మరి ప్రతిగ్రామం నుండి రాయికల్ పట్టణంలో వ్యాపారం కొరకు ఎవరు రావడం లేదు దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా చికెన్ సెంటర్లు మటన్ షాపులు చేపల మార్కెట్ తప్పనిసరిగా తనిఖీలు చేయాలని రాయికల్ ప్రజలు యూవకులు కొరుతున్నారు

## ఈనెల 18న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్**



**జగిత్యాల ,అక్టోబర్ 15 : రిపబ్లిక్ న్యూస్:-**
ఈ నెల 18న బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీరో జారీ చేస్తే, సదరు జీవ పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, రాష్ట్ర ఎన్నికల్లో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా చేపడుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలిపాలని, బీసీ కుల సంఘాల నాయకులంతా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా...

**మెట్ పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విరాళంగా వాటర్ ట్యాంక్ అందజేత**








**మెట్టుపల్లి :- అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్:-**
ఈ రోజు మెట్పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ సభ్యుడైన డా శ్రీ గడ్డం రమేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మెట్ పల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాల 600 విద్యార్థుల సౌకర్యం కోసం %ంఅత్వఇ% వాటర్ ట్యాంక్ 1000 లీటరు ట్యాంక్ ను విద్యార్థుల సౌకర్యం కోసం డాక్టర్ గడ్డం రమేష్ రెడ్డి డొనేట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు డాక్టర్ అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని అలాగే ఆయన పుట్టినరోజు సందర్భంగా మంచి కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో లైన్స్ క్లబ్ సభ్యుడైన డాక్టర్ పుట్టినరోజు వారు విరాళంగా వాటర్ ట్యాంకును స్కూలుకు అందజేయడం జరిగిందని అన్నారు అధ్యాపకులు మాట్లాడుతూ డాక్టర్ పుట్టినరోజు పిల్లల మధ్య జరుపుకొని వారికోసం వాటర్ ట్యాంక్ అందజేయడం విద్యార్థులు దాహార్తి తీర్చడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ రావు సెక్రెటరీ జైపాల్ రెడ్డి క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్ డాక్టర్ రమేష్ రెడ్డి మర్రి భాస్కర్ గుండా రాకేష్ ఆల్ రౌండర్ గంగాధర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ తాసిల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న నా భూమిని

# తహసీల్దార్ "భూ" భారతిలో ఆన్లైన్ చేయడం లేదు

**- పల్లికొండ నర్సయ్య ఆరోపణ**





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 15,( రిపబ్లిక్ న్యూస్)**
""నేను రాను బిడ్డో ఈ తాసిల్ కార్యాలయానికి లంచాలు అడుగుతున్న కార్యాలయంలోకి ""
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పల్లికొండ నర్సయ్య పందిరి గంగారాం లు 77 గుంటల వ్యవసాయ భూమిని రాయికల్ గ్రామానికి చెందిన హుస్సేన్ ఖాన్ సర్దార్ కాన్ వారి వద్ద నుండి కొని రిజిస్టర్ సెల్ఫ్ డీడీలు తీసుకొని అప్పుటి ఎం ర్ ఓ పాస్ పుస్తకం కూడా ఇచ్చారు సర్వేనెంబర్ 1551, 1552, 1651, అను సర్వే నెంబర్లు గల77గుంటల భూమిని నేను కొనుక్కోన్నాను అప్పటినుండి మేము వ్యవసాయం చేసుకుంటున్నాము అట్టి భూమి బూరుకుంట దరి వ్యవసాయం చేసుకుంటున్నాం కాని రాయికల్ కు చెందిన పెత్త%శీ%దారు కొడిమ్యాల భాస్కర్ నా భూమిని తన పేరుపై దొంగ సంతకాలతో తాసిల్దార్ కు పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చి భూమిని తన పేరుపై ఆన్లైన్ చేసుకున్నారు
అప్పటినుండి నేను నా భూమి కొరకు తిరుగుతూనే ఉన్నాను 2005 నుండి 2025 వరకు తిరుగుతూ ఉంటూ అలసిపోయి 82 సంవత్సరాల నేను నాకు తోడుగా పాలేపు బాలరాజ్ అనే సామాజిక కార్యకర్తను తీసుకొని ఈ తాసిల్ కార్యాలయానికి అర్ డి %శీ% కార్యాలయనికి జిల్లాలో జరిగే ప్రజావాణికి పలుమార్లు పోయాం ఇట్టి భూమి ధరణి లో ఆన్లైన్ కాక మాకు వచ్చే రైతు భరోసా కానీ పీఎం కిసాన్ పథకం కూడా మాకు వర్తించడం లేదు
రాయికల్ తాసిల్ కార్యాలయంలో గతంలో షకీల్ అనే పట్వారి కూడా మేము కలిసి అతనికి చెప్పితే మీరు వద్ల భాస్కర్ దగ్గరికి వెళ్ళండి అని చెప్పడం జరిగింది ఇందులో అప్పటి ఎమ్మార్వో తాసిల్దార్ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నో మార్లు అడగడం జరిగింది కానీ ఈ లంచాల కేసు తహసీల్దార్ కార్యాలయంలో ఎంతోమంది రైతులు పలు సమస్యల మీద ఈ కార్యాలయం రావడం జరుగుతుంది కానీ ఒక్క పని కూడా కావడం లేదు మాభూమి సర్వే నెంబర్ 1551 1552 1651 భూమిని దొంగ చాటుగా తాసిల్దార్ కు లంచాలు ముట్టజెప్పి నా 77 గుంటల భూమిని కొడిమ్యల భాస్కర్ పెద్ద భూస్వామికి నా భూమిని తాసిల్దార్ కు లంచాలు ఇచ్చి నా భూమిని ఆయన పేరుపై ఆన్లైన్ చేసుకున్నాడు నేను ఒక పేద రైతును నా దగ్గర డబ్బులు లేవు అని ఎన్నిసార్లు చెప్పినా మాకు లంచము ఇస్తేనే పని అయితదని కార్యలయ అధికారులు అన్నారు రాయికల్ మండల తాసిల్ ఆఫీసు లో లంచం లేనిది ఏ ఒక్క పని జరగదని ఎంతోమంది అభాగ్యులు కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు అయినా ఒక్కరి పని కూడా కాలేదు ఈ విషయమై పలుమార్లు ప్రజావాణి కలెక్టర్ దగ్గరికి ఆర్డిఓ దగ్గరికి నా బాధను చెప్పుకోవడం జరిగింది ఎవరు కూడా నా బాధను అర్థం చేసుకోలేదు నాకు 82 సంవత్సరాలు ఉన్న నా మిత్రుడు సామాజిక కార్యకర్త పాలెపు బాలరాజ్ వెంబటివు%శీ%డి నాకు జగిత్యాల పోవడానికి ఆఫీసలా చుట్టూ తిరాగాడానికి ఆయన సహకారంతో నేను పోవడం జరిగింది ఇప్పుడు నాకు సతకావడం లేదని నేను పాలేపు బాలరాజును నువ్వు ఎట్లాన్నా చేసి నా భూమి నా పేరుపై చేయించాలని ఆయన మొన్న ప్రజావాణి కలెక్టర్ కు నా తరపున పాలేపు బాలరాజ్ సామాజిక కార్యకర్త ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నా గురించి పూర్తి ప్రయత్నం చేస్తున్నాడు ఈ విషయమై రాయికల్ తాసిల్దార్ ను కూడా అడిగితే తన ఇష్టం వచ్చినట్టు తిట్టడము బెదిరించడం జరిగింది అని పల్లికొండ నర్సయ్య తెలిపారు నాభూమి నాపేరు పై రాకపోతే నేను చావడమే - అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి తీసుకు వచ్చింది కాబట్టి అందులోనైనా నా భూమిని నా పేరు ఎక్కించగలరని అది కాక నా పాత పాస్ బుక్ తాసిల్దార్ తీసుకొని అది కూడా నాకు ఇవ్వలేదు ఈ తాసిల్దార్ మాత్రం దగ్గరికి పోయి సమస్య చెప్తుంటేనే వారిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాటము అది ఎంతవరకు సమంజసమని పాలేపు బాల్రాజ్ అంటున్నాడు మరి మాకు ఉన్న అధికారి మీరే కదా మీకు చెప్పకుంటే ఎక్కడికి వెళ్ళమంటారు అని చెప్పి అడుగుతే ఎక్కడికైనా వెళ్ళు అని చెప్పి బయట పొమ్మంటున్నాడు కలెక్టర్ ఆర్ డి వో దగ్గరికి వెళ్తే తాసిల్దార్కు ఫోన్ చేసి ఈ పని తొందర అయ్యే విధంగా చూడాలని ఆదేశించడం జరిగింది కానీ ఈ తహశీల్దార్ మాత్రం ఎవరి ఎపని చేయడం లేదు ఏమైనా లంచాలు లంచాలు కావాలని అడిగితే మేము ఇచ్చేతందుకు మేము సిద్ధంగా ఉన్నామని నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు ఆ భూమి నీది అని అనడానికి నీవు సర్వే చేయించమని మండల సర్వేయర్ కు తెలిపితే రెండుసార్లు వచ్చి వారి సర్వే చేశారు నీ స్థలం మాత్రం ఉన్నదని దీనిని నీ పేరుపై చేయడానికి మేము సర్వే రిపోర్ట్ ఇస్తున్నామని వారు చెప్పి వెళ్లిపోయారు ఇదే విషయాన్ని తాసిల్దార్కు చెబితే నాకు ఆ పని ఉంది ఈ పని ఉంది బిగ్గరగా అరుస్తూ బయటకు వెళ్ళమని తాసిల్దార్ అంటున్నాడని పల్లికొండనర్సయ్య ఆవేదన చెందాడు నేను చనిపోతే ఈ భూమి ఎవరి కోతది పోతధో అని ఆయన రోదిస్తున్నారు ఈ విషయంలో మొన్న జరిగిన ప్రజావాణిలో కలెక్టర్కు మరో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని పాలేపు బాల్ రాజ్ అంటున్నాడు పల్లికొండ నరసయ్య స్థలము కొన్న 1997 నుండి ఇప్పటివరకు తానే దున్నుకుంటున్నానని నాకు వచ్చే రైతుబంధు గాని పీఎం కిసాన్ గాని రావడంలేదని ఆయన ఆవేదం చెందారు ఇది ఇలా ఉండగా రాయికల్ తహసిల్ కార్యాలయంలో 640 సర్వే



నెంబర్లు భర్త చనిపోతే భార్య పిల్లలు ఉండగా వేరే వారికి ఆన్లైన్ చేశారని 740 సర్వే నెంబర్ స్మశాన వాటికను కూడా వేరే వారిపై లంచాలు తీసుకొని ఆన్లైన్ చేశారని ఆయన ఆరోపించారు ఆఫీసులో లంచాలు లేని పని మాత్రం జరగదని మొన్న ఇందిరమ్మ ఇళ్లకు ఇళ్లకు మొరము కొరకు తాసిల్దార్ దగ్గరికి వచ్చిన కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ భూమయ్యను బెదిరించాడని అతను ఆవేదన చెందాడు అని పాలేపు బాల్ రాజ్ అన్నారు ఒక మాజీ సర్పంచ్ కూడా అది కూడా చూడకుండా ఒక దళితుడని అలా అనడం సమంజసం కాదు ఇన్ని అవకతకులు జరుగుతున్న ఈ తాసిల్ కార్యాలయం పై రెవెన్యూ అధికారులు దాడులు చేయాలని పలువురు కోరుతున్నారు కనీసం ఇప్పుడైనా భూభారతిలో పల్లికొండ నర్సయ్య కు చెందిన భూమిని ఆయన పేరు మీద ఆన్లైన్ చేయగలరని పల్లికొండ నర్సయ్య పాలేపు బాలరాజ్ లు కోరారు

### జువ్వాడి నరసింగారావు ఆదేశాల మేరకు జువాడి భవన్ లో

## జెట్టి లింగం ఆధ్వర్యంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**మెట్టుపల్లి, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈ రోజు జువ్వాడి భవన్ లో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ప్రతిష్టం చేసి, భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక పితామహుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అరిపిచడం జరిగింది...ఈ కార్యక్రమములో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ప్రదానకార్యదర్శి తుమ్మనపెల్లి రాంప్రసాద్ ఎండోమెండోల్ కోముల సంతోష్ రెడ్డి %జుఇ%మున్సిపల్ కార్పొరేషన్ ముంబర్ మాధవరెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ బురా మహేంద్ర షకీల్ సుంకే ప్రసాద్ సంతోష్ తడితరులు పాల్గోనారు.

## నూతన వస్త్రధారణ ఆహ్వాన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 16 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల పరిధిలోని ఉజాలంపాడ్ గ్రామ ఆప్తులు బిడేఖనే నగేష్ కుమార్ గార్ల కుమార్తెల యొక్క నూతన వస్త్రధారణ ఆహ్వాన మహోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు నరసింహ రెడ్డి, బిరాదర్ దత్తు యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితర ముక్య నాయకులు పాల్గొన్నారు.



# కార్యకర్తల అభీష్టం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎంపిక..

**అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి ..**

**నీలం మధు ముదిరాజ్..**

**పటాన్ చెరు లో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం..**

**కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ..**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్)** కార్యకర్తలు, మండల, బ్లాక్ స్థాయి అధ్యక్షుల అభీష్టం మేరకే సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం అశోక్ నగర్ లోని సితార గ్రాండ్ హోటల్ లో ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు గార్ల ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని జిల్లా అధ్యక్షులను ఎంపిక చేయడం శుభపరిణామన్నారు. ఈ ప్రక్రియ ద్వారా పార్టీ కోసం కష్టపడే నాయకుడిని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గలా బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేసే అధ్యక్షుడికి మనమంతా సంపూర్ణంగా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన మనమంతా కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, శశికళ యాదవరెడ్డి, %×చీఖజ% జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మొదటి విడత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ కు యువతకు ఆహ్వానం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( రిపబ్లిక్ న్యూస్ )** ఆదిలాబాద్ జిల్లాలో నిరుపేద యువతీ, యువకులు, ప్రజలు రోడ్లపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున మొదటి విడత 5 మండలాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు, ఈ సందర్భంగా 5 మండలాలు నార్నూర్, గాదిగూడ, ఉట్నూర్, సిరికొండ, బీంపూర్ లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు మరియు అడ్రస్ ప్రూఫ్ లేదా టెన్త్ క్లాస్ మెమో జిరాక్సులను సంబంధిత పోలీసు స్టేషన్ నందు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్లైన్ నందు లేదా. మీసేవ కేంద్రాల్లో రుసుము చెల్లించవలసిందిగా ఉంటుందని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లోపు పర్మినెంట్ లైసెన్స్ కొరకు ప్రభుత్వానికి చెల్లించవలసింది ఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలిందిగా తెలిపారు. ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రజలు వాహన నియమనిబంధనలు పాటించాలని ప్రమాదాలకు గురి కాకుండా లైసెన్సులు నియమాలు ఉపయోగపడతాయని సూచించారు.

# ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ని విజయవంతం చేద్దాం

**జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 15** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు చెందిన రిజర్వేషన్ల ను అడ్డుకున్నందుకు నిరసన గా బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ఈనెల 18వ తేదీ న రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని జాతీయ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బందును అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు వ్యాపార వాణిజ్య సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9 జారీ చేసినప్పటికీ అట్టి జీవో పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని ఇది రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు నోటి కాడి ముద్ద లాగేసినట్టు భావించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైనదని ఆయన అన్నారు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికల్లో కోర్టు జోక్యం చేసుకోవడం సబబు కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు ధర్మాసనం పై బీసీలందరికీ అపారమైన నమ్మకం ఉందని ఆయన అన్నారు బీసీలు అందరు కలిసి రోడ్ల పైకి వచ్చి తమ నిరసనలు తెలిపే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు దేశంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధిక జనాభా కలిగిన మనము మన వాటా ఏందో ఎంతో తెలుసాల్సిన అవసరం ఉందని బీసీ సంఘాలు అన్ని ఈ రోజు ఏకాదటి పై వచ్చి బంద్ కి పిలుపునిచ్చారు అని కావున మనమందరం కలిసి విజయవంతం చేసుకోవలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# ఘనంగా పోషణ మాసం కార్యక్రమము



**మల్లాపూర్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** ముత్యంపేటలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పాఠశాలలో పోషణ మాసం పై ప్రత్యేక సమావేశాన్ని గర్భిణీలు, బాలింతలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు తీసుకోవలసిన పోషకాలను వివరించారు. మనం తీసుకునే ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో, పోషకాలపై ఎలాంటి ఆరోగ్య లాభాలు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణితో పాటు గర్భిణీలు బాలింతలు పిల్లల అంగన్వాడి పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రులను కలిసిన జువ్వాడి నర్సింగ రావు





**కోరుట్ల అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రావు బుధవారం సచివాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులను నిధుల మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల మంజూరు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనులు నిమిత్తం బుధవారం సచివాలయంలో మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు అలాగే మొక్కజొన్న కొనుగోలు విషయమై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు, కావున రైతులు ఎవరూ కూడా దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు.ద

# పార్టీ పదవుల్లో యువతకు అవకాశం ఇవ్వాలి.

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి.**



**ఇచ్చోడ 15 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక న్యాయాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీ పదవులలో యువకులకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 2022 ఉదయ్ పూర్ నవసంకల్ప శిబీర్ ప్రతిపాదనకు అనుగుణంగా (50 /50 ఫార్ములా ) 50 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న యువ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ పదవుల్లో 50% పదవులు కేటాయించాల్సిందిగా ఏఐసీసీ నిర్ణయించింది. అందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి(డీసీసీ) కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల.చంటి దరఖాస్తు చేశారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా నిబద్ధతతో నిలబడి, పార్టీ రాజకీయ సైద్ధాంతిక అవగాహన, పార్టీ నిర్మాణం కోసం పనిచేశానని, ఏడు సంవత్సరాలలో జరిగిన అన్ని ఎన్నికలలో పార్టీకి స్థాయికి మించి కష్టపడ్డానని, సామాజిక కార్యక్రమాలతో పాటు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ కన్వీనర్ గా ప్రత్యేక తెలంగాణ సాధించేంతవరకు పోరాడనని,ఆదిలాబాద్ జిల్లా భౌతిక వాస్తవ పరిస్థితులు, ప్రజా సమస్యలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలపై పూర్తి పట్టు ఉండటంవల్ల ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా తన అభ్యర్థిత్వాన్నిపరిశీలించవలసిందిగాసంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా బోథ్ నియోజకవర్గసన్నాహక సమావేశంలో హాజరైన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ఆదిలాబాద్ జిల్లా నియామక పరిశీలకులు అజయ్ సింగ్ (కర్ణాటక శాసనసభ్యులు)గారికి దరఖాస్తు సమర్పించడం జరిగింది.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి



**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్** ప్రజాసేవ ధ్యేయంగా ప్రజామనిషిగా ప్రజోద్ధరణకు నడుం బిగించి నడక సాగించిన నవ యువకుడు మా సూర్యుడు.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అడుగులు వేస్తూ ప్రజాక్షేత్రంలో పరుగు పందెంలో చిరుత పులిలా దూసుకు వస్తున్న నవ నాగరికుడు....బ్రహ్మ పట్టిన రాజకీయాలకు చరమగీతం పాడేందుకు సమర శంఖం పూరించి సంగ్రామానికి సిద్ధమైన కిరణుడు...నేటితరం నాయకులకు సూర్యకిరణం ఆదర్శప్రాయం పిట్ట కొంచెం కూత ఘనం అన్న నానుడిని తిరగరాసేందుకు వస్తున్నా సూర్యకిరణుడు... రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీకి సై అంటున్న సూర్య

# డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలి

**గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్)** డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా %జూ ఐ.ు% శ్రీనివాస్ రావు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలించాలన్నారు.గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక కమిటీలు వేయాలన్నారు. గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలన్నారు. రైతు వేదికల వద్ద గంజాయి సాగు చేస్తే జరిగే పరిణామాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద ,మెడికల్ షాప్ లు,పరిశ్రమల వద్ద తనిఖీలు చేయాలన్నారు.జిల్లా %జూ% డి వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దాబాలు వద్ద,వివిధ రాష్ట్రాల నుంచి పరిశ్రమలకు ఉపాధి కోసం వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హత్నూరలో బిసి బంధును జయప్రదం చేయండి

**మండల బీసీ సంఘం అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ భట్టు మారుతి రాజ్**



**ప్రజా రిపబ్లిక్ మెదక్ ప్రతినిధి అక్టోబర్ 15** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడంతో పాటు హైకోర్టు కూడా స్థానిక సంస్థల రిజర్వేషన్లపై స్టే విధించడాన్ని నిరసిస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల నియోజకవర్గాల జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని స్పష్టంచంగా బంద్ నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు భట్టు మారుతి రాజు లు పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తుందని తెలంగాణ శాసనసభలో ఆరు నెలల క్రితమే స్థానిక సంస్థల విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపితే ఎంతకాలమైనా బిల్లు ఆమోదించకుండా పెండింగ్లో పెట్టి బీసీలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని బీసి జాతి గ్రహించాలని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఉపాధ్యక్షులు భట్టు మారుతి రాజులు కోరారు ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత హైకోర్టు జోక్యం చేసుకుని బీసీల రిజర్వేషన్ పై స్టే ఇవ్వడానికి నిరసిస్తూ బీసీ శ్రేణులు అందరూ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని అలాగే బీసీల పట్ల వ్యతిరేక వైఖరితో కోర్టులో జాప్యం చేసిన వారు వాపస్ తీసుకుని బీసీలకు సహకరించే వరకు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు.

# బహుజనులు అన్ని రంగాల్లో ముందుండాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్)** బహుజనులు స్వయం పాలకులు కావాలి ,స్వతంత్ర భారత దేశం లో బీసీ ఎస్సీ %st% లు సామాజికంగా ఆర్థికంగా వెనక పడి ఉండటానికి కారణం పాలక వర్గాలు నిర్లక్ష్యం చేయటం వల్లనే వెనక బాటు తనానికి కారణం బహుజనులు %bc sc st% యువత %zptc mptc sarpanch% ఎన్నికలు %swayam% పాలకులు కావటానికి బీఎస్పీ ద్వారా ముందుకు రావాలి అని %bsp% మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ గొల్ల సతీష్ పిలుపు

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్15( రిపబ్లిక్ న్యూస్)** కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాల్యవివాహ లేని జిల్లాగా కావటానికి గాను దేవాలయాల్లో బాల్య వివాహాలు జరగకుండా నోటీస్ బోర్డు లను ఏర్పాటు చేయుటకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన గోడ పత్రిక ను కలెక్టర్ రాహుల్ రాజ్ టి డబ్ల్యూ ఓ హేమ భార్గవి, తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఏ ఒక్క బాల్య వివాహాలు జరగకూడదని, అందుకోసం ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ డైరెక్టర్ వంగరీ కైలాష్ , సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజు, సిబ్బంది యాదగిరి, సంజీవ్, నవనీత మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888



# తెలంగాణ లో తొలి సంఘ శాఖను ప్రారంభించిన శ్రీ కస్తూరి ఎల్లప్ప

**కోరుట్ల: అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్:-**
ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో మొదటి శాఖగా 1936లో కరీంనగర్ జిల్లాలోని కోరుట్ల లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కార్యకలాపాలు ప్రారంభమైనాయి. ప్రారంభించినవారు శ్రీ కస్తూరి ఎల్లప్ప. 5 ఫిబ్రవరి, 1905లో కోరుట్లలో జన్మించిన ఎల్లప్ప చిన్నవయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోగా, అన్నయ్య సంరక్షణలో పూణే చేరుకొన్నారు. 1930లో పూణే లోని సదాశివపేట శాఖలో స్వయం సేవకునిగా చేరి, బీడీలు చుట్టి బ్రతికే స్థితిలో ఒదిగి ఉండి కూడా ఒక చారిత్రక పాత్ర వహించిన వారైనారు. పూణెలో ఉన్న రోజులలో పొట్టకూటి వృత్తి' కంటే సంఘకార్యానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చిన గుండేటి కాశీరాం (కోరుట్ల ముదిగొండ నారాయణ(వల్లంపల్లి) అను మల్ల గంగారాజం మన్నెగూడెం) గారలు వీరికి సంఘ కార్యంలో సహచరులు. వారందరూ కోరుట్ల పరిసర గ్రామాల నుండి పూణెకి వలస వెళ్ళినవారే, కాగా వీరిని సంఘానికి పరిచయం చేసినవారు మురళీధర్ కిరాడ్. 1936 విజయదశమి నాడు కోరుట్లలో శ్రీ కస్తూరి ఎల్లప్ప సంఘశాఖ ప్రారంభించాడు. శ్రీ నాగుల సర్పయ్య అల్లెరాజారాం, ఆడెపు గంగారాం, గోనెరావు బహద్దూర్, రోడూరి ఈశ్వరయ్య, కటుకల నాగలింగం, గోనె గంగారాం తదితరులు కోరుట్ల శాఖలో క్రియాశీలురులుగా నిలబడ్డారు. 1938లోశ్రీ ఎల్లప్ప ద్వితీయవర్ష సంఘ శిక్షావర్గ పూర్తి చేశారు. 1945లో ఎల్లప్పగారిపై ఒక హత్యాయత్నం జరిగింది. క్షురక వృత్తిలో ఉన్న ఒక ముస్లిం తన మంగలికత్తితో ఎల్లప్పగారిని పొడవడంతో పూణె నగరమంతా తీవ్రంగా స్పందించింది. 1948లో సంఘాన్ని అన్యాయంగా నిషేధించిన సమయంలో ఎందరో ఇతర కార్యకర్తలతో పాటు శ్రీ ఎల్లప్ప కూడా



నిర్బంధంలోకి తీసుకోబడి మూడునెలలపాటు ఎరవాడ జైలులో జీవితం గడిపారు. 1946లో పోలీసు చర్య జరగడానికి ముందు రజాకార్ సైన్యాన్ని ప్రోగు చేసే దృష్టితో కాసీంరజ్వీ కోరుట్లకు వచ్చినపుడు ఆతనికి సవాలుగా శ్రీ ఎల్లప్ప నగరేశ్వరాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేశారు. ఈ విషయం స్వాతంత్ర్య సమర యోధుల జాబితాలో నమోదై ప్రభుత్వం పింఛను సదుపాయం కల్గించినా, సహజమైన దేశ సేవకు రాజకీయ లబ్ధి, ఆర్థిక లబ్ధి ఆశించటం తుచ్ఛమని "భావించి ఆయన తిరస్కరించారు. ఒకసారి కోరుట్ల శాఖపై కొందరు ముష్కరులు దాడి చేయగా జిల్లా ప్రభుత్వాధికారులతో వారికి తాకీదు ఇప్పించారు. శ్రీ ఎల్లపు ఆరు భాషల్లో అనర్గళంగా మాట్లాడేవాడు. చదవటం వ్రాయటం సురారీకి పరిమితం. 1950లో పుణే నుండి కోరుట్లకు ఠాకూర్ సావ్ దేకర్ బీడి కంపెనీ మేనేజరుగా వచ్చి, సంఘకార్యాన్ని పటిష్టం చేశాడు. ఆ కంపెనీ తరపుగానే కోరుట్లలో గణేశ ఉత్సవాలను లోకమాన్య తిలక్ బాణిలో సార్వజనికోత్సవంగా జరిపించాడు. 1985లో సంఘశాఖపై రెండవసారి దాడి జరిగింది నగరబంద్ కి పిలుపునివ్వటమే గాక, ఆ దినమంతా వారు ఉపవాసదీక్ష వహించారు. 1975లో ఎమర్జన్సీలో జరిగిన సత్యాగ్రహాలలో, 1990లో రామజన్మభూమిలో రామకార్యసేవలో పాల్గొనడానికి యువకులను ఉత్సాహపరిచారు.

'ఆంధ్రప్రాంతంలో, కరినగరం జిల్లాలో ప్రచారకులుగా పనిచేసినవారికి, పర్యటనకు వచ్చిన కార్యకర్తలకు శ్రీ కస్తూరి ఎలప్ప ఒక స్ఫూర్తికేంద్రంగా కన్పించుతూ ఉండేవారు. ఆయన తన 86వ ఏట 11 నవంబర్ 1991లో దివంగతులైనారు.

# సంగారెడ్డి జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.





**సంగారెడ్డి జిల్లా , అక్టోబర్ 15 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం,లో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ
ఎస్-న్యాబ్, మునిపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్లో సుమారు 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం.
నలుగురు అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్, బ్రీజ కార్ (%TS07FP%0710), బొలెరో (%OD04L%8885), 4-మొబైల్ ఫోన్లు, 130-ప్యాకెట్ల గంజాయి, రూ: 17,500/- నగదు సీజ్.
్ర సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్, మునిపల్లి పోలీసుల పనితీరును అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.
నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 15-10-2025 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.గారి ఆదేశానుసారం కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బందితో కలిసి డెక్కన్ టోల్ ప్లాజా, మునిపల్లి వద్ద మధ్య రాత్రి అందాజ 01:30 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్రా వెళుతున్న 1) ఎరుపు రంగు గల బ్రీజ కారు నెంబర్, 2) మహీంద్రా బొల్లేరో కారు %ూ= 02 ూవీ% 5025, గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 130-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు రూ: 1.30 కోట్లు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని, వివరాలు అడిగి తెలుసుకొనగా గంజాయి సరఫరాదారుడు రాజ్ కుమార్ చెప్పిన విధంగా చంద్రగిరి, గంజామ్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తూ, మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల వివరాలు: 1. పిటారా పరిచ్ఛా తండ్రి రెజిస్ పరిచ్ఛా, వయసు: 25 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: గంజాయి వ్యాపారం, నివాసం: చువాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 2. దేవిడ్ పాళ్ తండ్రి అబ్బలాం పాళే, వయసు: 23 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: హెూటల్ వర్కర్, నివాసం: పెట్రోల్ బంక్ సమీపం, గజపతి నగర్, బెరహంపూర్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం. 3. ధరంఛంద్ పైక్, తండ్రి విజయ్ కుమార్ పైక్, వయసు: 30 సంవత్సరాలు, కులం పైకో, వృత్తి: డ్రైవర్, నివాసం: క్రిస్టియన్ సాహి, మొహనా గ్రామం, మొహనా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 4. సంజీవ్ కుమార్ పరిచ్ఛా, తండ్రి బిజయ్ కుమార్ నాయక్,వయసు:35సంవత్సరలు, కులం హరిజన్, వృత్తి: వ్యవసాయం, నివాసం: చుడాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం.జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా %ూ-చీఖఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బంది, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి -కల్హేర్ డిప్యూటీ తహశీల్దార్



**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 15 ప్రజా రిపబ్లిక్ న్యూస్**విద్యార్థులను నాణ్యమైన భోజనం పెట్టాలని కల్హేర్ డిప్యూటీ తహశీల్దార్ పవన్ కుమార్ సూచించారు. బుధవారం కల్హేర్ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం వంటలు పరిశీలించారు. బియ్యం స్టాక్ గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో వసతులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రవి, టీచర్లు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ అమ్మాయిల జోలికి వెళ్తే జైలుకే: సీఐ వెంకట్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా**
**అక్టోబర్ 15 ప్రజా రిపబ్లిక్ న్యూస్**




కంగ్టి పోలీస్ కార్యాలయంలో సిఐ మాట్లాడుతూ మైనర్ అమ్మాయిల జోలికి వెళ్లినా, వెళ్లిన వాళ్లకు సహకరించినా జైలుకు పంపడం ఖాయమని కంగి సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో యువత చిన్న, పెద్ద తేడా లేకుండా అమ్మాయిల జోలికి వెళ్లడం, మాయమాటలు చెప్పి వెంటపడటం, తీసుకెళ్లడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే పోక్సో కేసులు నమోదు చేస్తామన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ఓ కంట కనిపెట్టి ఉండాలని ఆయన సూచించారు.

## గడి పాఠశాల విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణీ....

### ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు



**కోరుట్ల,అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ :-** జగిత్యాల జిల్లా కోరుట్లలోని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఉచిత పాఠశాల దుస్తులు (ఒక జత) పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు.ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి దినం క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాలని,ప్రభుత్వం అందించిన ఉచిత పాఠశాల దుస్తులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేటప్పుడు ధరించి రావాలని, ఉపాధ్యాయులు బోధించే పాటలను శ్రద్ధగా విని, నేర్చుకోనీ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఎదగాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,ఉపాధ్యాయులు పూర్ణ చందర్, రాజా కుమార్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, మాధవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ గ్రామంలో రాజ రాజేశ్వర ఆలయ పునర్నిర్మాణం

**కథలాపూర్, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ :-**




కోరుట్ల నియోజకవర్గం లో కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని పురాతన శ్రీ రాజ రాజేశ్వర ఆలయ పునర్నిర్మాణం లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కొరకు సిరికొండ గ్రామ ప్రవాస భారతీయుడు నీలి కన్నయ్య దుబాయి లో వున్న గ్రామస్తులు, మిత్రుల ద్వారా ఆలయానికి విరాళంగా 45 వేల రూపాయలు ప్రోగు చేసారు. జమ చేసిన నగదును శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు బుధవారం రోజున సిరికొండ లో అందజేశారు. ఈ సందర్భంగా నీలి కన్నయ్య, నీలి శ్రీనివాస్,దుబాయ్ మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, రాజేశ్వరుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన గౌరవ ఉన్నత పాఠశాల విద్యార్థి



**కోరుట్ల: అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ :-**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్ విద్యార్థి మహారాష్ట్రలో అక్టోబర్ 19నుండి అక్టోబర్ 21వరకు జరిగిన సబ్ జూనియర్ జాతీయ ఆటల పోటీల్లో అట్యా పాత్య ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిన్న విశ్వక్ (7వ తరగతి)విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఎం ఏ గఫార్ ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ గఫార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాక ఆటల పోటీల్లో కూడా ముందుండాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రసిడెంట్ ఎం ఏ కిజర్, జాయింట్ సెక్రటరీ ఎం ఏ అఫ్రోజ్, ప్రిన్సిపాల్ గోపి, మారసి, క్రిస్టినా, వ్యాయమ ఉపాధ్యాయులు బి వేణుగోపాల్ (పిడి)విజయ్ నాయక్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ లో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 16 ప్రజా రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ కేంద్రంలో బీసీ హాస్టల్ సందర్శించి సబ్ కలెక్టర్విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. బుధవారం ఖేడ్ బీసీ సమీకృత బాలుర హాస్టల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని సూచించారు. హాస్టల్ సిబ్బంది ఉన్నారు.